ESTD : 1999

విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

స్టేట్ విజన్

STATE VISION

శుక్రవారం 28-3-2025 పేజీలు : 12

## ఎంపీ రవిచంద్ర రైల్వే మంత్రితో భేటీ



వేములవాడ మార్చి 27(విజన్ ఆంధ్ర) : దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన తెలంగాణలోని సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి పుణ్యక్షేత్రంలో బైపాస్ రోడ్డుకు సమీపాన ప్రతిపాదిత రైలుమార్గంలో భూములు కోల్పోతున్న రైతులకు సముచిత రీతిలో నష్టపరిహారం చెల్లించి న్యాయం చేయాల్సిందిగా రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవి చంద్ర రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను కోరారు.

10 లో...

## అక్కడ కూల్చారు? ఇక్కడ వదిలేశారు?

- చిన్నంబావి ప్రభుత్వ స్థలాల్లో రోజు రోజు పెరుగుతున్న భూ కబ్జాలు ?
- ప్రభుత్వ స్థలాలు లేక, ప్రభుత్వ కార్యాలయాలు ప్రైవేట్ భవనాల్లో కొనసాగింపులు??
- గత కొన్ని సంవత్సరాలుగా సర్వేనెంబర్ 163 లో ఉన్న ఇరిగేషన్ కాల్వపై కబ్జాలతో అక్రమ షటర్లు, షాపులు??
- చిన్నంబావి తాసిల్దార్ కార్యాలయం పక్కనే ఉన్న కాలువలో చెత్త చెదారంతో నిండిపోయి , కనుమరుగు అవుతున్న ఇరిగేషన్ డి 4 కాలువ!!
- ఇరిగేషన్ కాలువలపై కబ్జాలతో అక్రమ కట్టడాల వ్యక్తులకు నోటీసులు ఇచ్చాం, మళ్లీ చట్టపరంగా నోటీసులు ఇచ్చి తొలగిస్తాం ,ఇరిగేషన్ డి ఇ, శ్రీనివాస్!!

కొల్లాపూర్ మార్చి 27 : (విజన్ ఆంధ్ర) : ప్రభుత్వ స్థలాలను కాపాడాల్సిన సమాజంలో ఉన్న వ్యక్తులే ప్రభుత్వ స్థలాలను కబ్జాలు చేసుకొని ఆ స్థలాల్లో వ్యాపారాలకు సంబంధించిన సెటర్లను షాపులను నిర్మాణం చేసుకుంటున్నారు. అలాగే కొందరు ఆ స్థలాలను కొందరి అధికారులతో చేతులు కలిపి సామాన్య పేద ప్రజలకు విక్రయిస్తున్నారు. అలాంటి ప్రభుత్వ స్థలాలను కొనుగోలు చేసిన పేద మధ్యతరగతి కుటుంబాల వ్యక్తులు ఇది ప్రభుత్వ స్థలం అని అధికారులు వచ్చి నోటీసులు ఇచ్చి పడగొట్టే వరకు తెలుసుకోలేకపోతున్నారు.

9 లో...



## రంజాన్ మత సామరస్యానికి ప్రతీక

- కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి
- జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా ఇఫ్తార్ విందు.




11 లో...

## ఒక్క సీ సీ కెమెరా వందమంది పోలీసులతో సమానం

- నేరనియంత్రణలో కీలకపాత్రపోషిస్తున్నసీసీ కెమెరాలు
- నేలకొండపల్లి సబ్ ఇన్స్పెక్టర్ సంతోష్

4 లో...

## బిజెపి ఇచ్చే రంజాన్ తోఫా మాకు వద్దు

ఐఎన్టియుసి నాయకులు మహబూబ్ అలీ

4 లో...

## ఇళ్లలో చోరీలకు పాల్పడుతున్న పాత నేరస్థుడు అరెస్టు




కుత్బుల్లాపూర్, మార్చి 27 (విజన్ ఆంధ్ర)బీ ఇళ్లలో చోరీలకు పాల్పడుతున్న పాత నేరస్తుడిని బాచుపల్లి పోలీసులు అరెస్టు చేశారు. ఈ మేరకు బాలానగర్ డిసిపి సురేష్ కుమార్ మీడియా సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించారు. హెచ్ఎంటి హిల్స్, తులసి నగర్ కూకట్పల్లిలో నివాసముండే మహమ్మద్ నాజర్ వయస్సు (34),సం, లు, వృత్తి సోఫా రిపేర్ షాప్ నిర్వహిస్తున్నాడు. ఈ వ్యాపారం సాగక ఆర్థిక ఇబ్బందులు తలెత్తాయి. దీంతో సులభంగా డబ్బు సంపాదించేందుకు మహమ్మద్ నాజర్ దొంగతనాలను వృత్తిగా ఎంచుకున్నాడు. కెపిహెచ్బి, బాచుపల్లి పోలీస్ స్టేషన్ల పరిధిలో పలు ఇళ్లలో దొంగతనాలు చేసి పలుమార్లు జైలుకు వెళ్లాడు. అంతేకాకుండా 2013 లో సరూర్ నగర్ పోలీస్ స్టేషన్లో ఓ మహిళను హత్య చేసిన కేసులో నిందితుడిగా జైలుకు కూడా వెళ్ళాడు. ఇతనిపై పిడి యాక్ట్ కూడా విధించారు. కెపిహెచ్బి పోలీసులు విధించిన కేసులో ఒక సంవత్సరం జైలు శిక్ష అనుభవించి తిరిగి వచ్చాడు. 2016లో

10 లో...

## 25 % రిబెట్ తో ప్లాట్ల క్రమబద్ధీకరణకు చివరి మూడు రోజులే అవకాశం



3 లో...

## జాన్ వెస్లీ అక్రమ అరెస్టు నిరసిస్తూ సీఎం దిష్టిబొమ్మ దగ్ధం



7 లో...

## పల్లా మోహన్ రెడ్డి దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొన్న......బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగా రెడ్డి......



నాగార్జునసాగర్ నియోజకవర్గ ప్రతినిధి,మార్చి27(విజన్ ఆంధ్ర ): నల్గొండ జిల్లా,నాగార్జునసాగర్ నియోజక వర్గం,పెద్దవూర మండలంలోని పర్వేదుల గ్రామానికి చెందిన తెలంగాణ రాష్ట్ర బిల్డర్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు పల్లా మోహన్ రెడ్డి దశదిన కార్యక్రమానికి నాగార్జునసాగర్ నియోజకవర్గ సేవా ప్రదాత,బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి హాజరై వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం వారి కుమారుడు పల్లా అజయ్ రెడ్డిని పరామర్శించారు.మాజీ నల్గొండ జిల్లా బిజెపి అధ్యక్షులు కంకణాల శ్రీధర్ రెడ్డి,తిరుమలగిరి సాగర్ మండలం మాజీ వైస్ యంపిపి యడవల్లి దిలీప్ రెడ్డి,మాజీ వైస్ యంపిపి తిరుమలనాధ గుడి మాజీ చైర్మన్ బుర్రి రామిరెడ్డి,మాజీ సొసైటీ కోపరేటివ్ నాగెండ్ల కృష్ణారెడ్డి,ఆదిరెడ్డి,ముదిరెడ్డి రవీందర్ రెడ్డి,వినయ్ రెడ్డి,గజ్జల నాగార్జున రెడ్డి,తేరా అఖిల్ రెడ్డి, పాశం శ్రీనివాస రెడ్డి,కున్ రెడ్డి సంతోష్ రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు......

## తెలంగాణరాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్చార్జి నటరాజన్ నిమర్యాదపూర్వకంగాకలిసినరాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ.



నేలకొండపల్లి మార్చి 27(విజన్ ఆంధ్ర) ప్రతినిధి, ఢిల్లీలోనియువజనకాంగ్రెస్ కార్యాలయంలో ఏఐసీసీ సభ్యురాలు, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్ ని గురువారం తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ మర్యాదపూర్వకంగా కలశారు.

## ఇంటి పన్ను బకాయితో సహా వెంటనే చెల్లించండి వన్ టైం సెటిల్ మెంట్ క్రింద పన్ను పై వడ్డీ 90% మినహాయింపు

అలంపూర్ మార్చి 27 (విజన్ ఆంధ్ర): మార్చి నెలాఖరులోగా ఇంటి పన్నులు, కుళాయి పన్ను, వాణిజ్య, వ్యాపార పన్నులు మొత్తం కట్టి పట్టణాభివృద్ధి సహకరించాలని మున్సిపాలిటీ కమీషనర్ సైదులు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇంటి పన్ను బకాయి పై గల వడ్డీని 90% మినహాయింపు చేస్తూ Go Rt No 154 తేదీ 25/3/2025 ద్వారా వెసులు బాటు కల్పించింది. కావున పట్టణ ప్రజలు వెంటనే మీ బకాయి గల ఇంటి పన్నును ఆన్లైన్ లో కానీ, సంబంధిత బిల్ కలెక్టర్లకు కానీ, కార్యాలయం లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్లలో కానీ, చెల్లించి రశీదు పొందగలరని తెలిపారు. ఈ అవకాశం ఈనెల 31 వరకు మాత్రమే ఉంటుందని కావున ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమీషనర్ తెలిపారు.



# ఎండిన పంటలకు పరిహారం ఇవ్వాలి

**-తహసిల్దార్ కార్యాలయం ముందు సి పి ఏం ధర్నా**

**-తాహసిల్దార్ కు వినతి పత్రం ఇచ్చిన నాయకులు**



పాలకుర్తి, మార్చి 27 (విజన్ ఆంధ్ర): సాగునీరు అందక ఎండిన పంటలకు ప్రభుత్వం తక్షణమే పరిహారం అందించాలని సిపిఎం జిల్లా కమిటీ మెంబర్ చిట్యాల సోమన్న డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చాలని, ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని సిపిఎం ఆధ్వర్యంలో తాహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న, మండల కార్యదర్శి మాచర్ల సారయ్య మాట్లాడుతూ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామాల్లో పేరుకుపోయిన సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 16 నెలలు అవుతున్న ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో పూర్తిగా వైఫల్యం జరగాలని ఆరోపించారు. అర్హులైన వారికి రేషన్ కార్డులు, పెన్షన్లు, ఇండ్లు ఇంటి స్థలాలు ఇవ్వాలన్నారు. ప్రభుత్వం పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయాలని కోరారు. సాగునీరు అందించడంలో అధికారులు పాలకులు వైఫల్యం చెందారని విమర్శించారు. ఎండిన పొలాలను సర్వే చేసి ఎకరాకు రూ. 50వేల చెప్పున నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. పాలకుర్తి, చెన్నూరు రిజర్వాయర్ పనులను వెంటనే పూర్తి చేసి రైతుల పంట పొలాలకు నీరు అందించాలని కోరారు. ప్రజాపాలన పేరుతో పథకాలు అమలు చేయకుండా ప్రజలకు పంగనామాలు పెడుతున్న ప్రభుత్వం వెంటనే హామీలను అమలు చేయాలని, లేనియెడల సిపిఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం తహసిల్దార్ పి శ్రీనివాస్ కు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు సోమ సత్యం, మాసంపల్లి నాగయ్య, ఏదునూరి మదార్, బెల్లి సంపత్, ముస్కు ఇంద్రారెడ్డి, నాయకులు నక్క రమేష్, వేల్పుల కొమురయ్య, సోమ నరసయ్య, ఒగ్గుల కొమురయ్య, ఎల్లయ్య, చెరిపెల్లి కొమురయ్య, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# మెరుగైన చదువు కోసం మన గ్రోమోర్

## రాజేశ్వరపురంప్రాథమికపాఠశాలకుమనగ్రోమోర్ 3లక్షల సహాయం



నేలకొండపల్లి మార్చ్ 27(విజన్ ఆంధ్ర) ప్రతినిధి : నేలకొండపల్లి మండలం రాజేశ్వరపురం గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు కోరమండల్ మన గ్రోమోర్ సంస్థ ఆర్థిక సహకారంతో దాదాపు3లక్షల రూపాయల వ్యయంతో విద్యార్థులకుస్కూల్ బెంచ్లు గురువారం వరంగల్ జోనల్ హెడ్ డి జి ఏం సానికొమ్ము శ్రీనివాస్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భవిష్యత్ భారతదేశం కోసం విద్యా వాతావరణాన్ని మెరుగుపరచడమన గ్రోమోర్ సంస్థ ప్రధాన లక్ష్యం అని చెప్పారు. విద్యార్థులు మంచిగా కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదిగి, దేశాభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. 150 మంది విద్యార్థులకు ప్రయోజనం కలుగుతుందని, వీరికి మరింత మెరుగైన విద్యా వాతావరణం కల్పించడానికి మన గ్రోమోర్ కృషి చేస్తుందని వెల్లడించారు.ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు అన్ని రంగాల్లో ముందుండి, సమాజానికి గొప్ప మార్గదర్శకులుగా ఎదగాలని ఆకాంక్షించారు. సంస్థ తరఫున విద్యా అభివృద్ధికి మరిన్ని కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల అభివృద్ధి అధికారి. ఎల్లయ్య, నేలకొండపల్లి మండల విద్యాశాఖ అధికారి.చలపతి రావు , ఏంపిఓ ఏం.రాధ ,స్కూల్ ప్రిన్సిపాల్ బి నాగేశ్వరావు, కాంప్లెక్స్ ప్రిన్సిపాల్ పి.కృష్ణ రావు తదితరులు పాల్గొన్నారు విద్య అనేది విజయం సాధించడానికి కీలకమని . చదువు నేర్చుకున్న పిల్లలు భవిష్యత్తులో మరికొంతమందికి విద్యాబుద్ధులను ప్రసాదించి, దేశాన్ని మరింత బలపర్చాలని చెప్పారు.మార్చగలరు. భారతదేశాన్ని ప్రపంచంలో నెంబర్ వన్ స్థాయికి తీసుకెళ్లేందుకు, ప్రతి విద్యార్థి చదువును గౌరవించి, దాన్ని సద్వినియోగం చేసుకోవాలి" అని పేర్కొన్నారు. విద్య మాత్రమే సమాజాన్ని మారుస్తుందని, అభివృద్ధి సాధ్యమవుతుందని, అందుకే ప్రతి తల్లిదండ్రి తమ పిల్లలను విద్యపై మరింత దృష్టి పెట్టేలా ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కార్పోరేట్ హెచ్ ఆర్ మంజు,జోనల్ హెచ్ఆర్ ప్రదీప్ కుమార్, జోనల్ మార్కెటింగ్ మేనేజర్ ఏ.వి. రాజేష్, ఏరియా మేనేజర్ రెహమాన్, ఏరియా మార్కెటింగ్ మేనేజర్ సురేష్, రిటైల్ ఏరియా కంట్రోలర్ వీరమల్, స్థానిక స్టోర్ మేనేజర్ కె.శ్రీరామ్, ఉపాధ్యాయ బృందం, గ్రామ ప్రముఖులు, విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పోలీస్ సిబ్బందికి అధునాతన ట్రాఫిక్ పరికరాలు అందజేసిన జిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు



గద్వాల మార్చి 27 (విజన్ ఆంధ్ర) జిల్లా పరిధిలో రోడ్డు ప్రమాదాలను నియంత్రించడం లో బాగంగా అమలు పరిచే ట్రాఫిక్ నియమాలను మరింత పకడ్బందీగా అమలు పరుచటకు అధునాతన పరికరాలు పోలీస్ సిబ్బందికి అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు తెలిపారు. అందుకు సంబంధించిన ఫ్లెక్సబుల్ ఐరన్ బారికేడ్స్-10, రిఫ్లెక్ట్ జాకెట్స్ -10, బ్రీత్ అనలైసర్స్ - 09, బొల్లార్డ్స్ -50, బాటన్స్ -20 , రేడియం టేప్ రోలర్స్ -25 పరికరాలను జిల్లా ఎస్పీ గురువారం రోజు తన ఛాంబర్ లో ట్రాఫిక్ ఎస్సై బాల చందర్ కు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో ట్రాఫిక్ నియమాలను మరింత పకడ్బందీగా అమలు పరచడం ద్వారా రోడ్డు ప్రమాదాలను నియంత్రించేందుకు అధునాతన ట్రాఫిక్ పరికరాలను ట్రాఫిక్, పోలీస్ సిబ్బందికి అందుబాటులోకి తేవడం జరిగిందని అన్నారు. గతంలో ఉన్న బ్రీత్ ఆనలైసర్ స్థానంలో మార్పులు జరిగి నాబ్ లేకుండానే కేవలం బ్లో చెయ్యడం ద్వారానే అది సెన్సార్ తో పని చెయ్యడం ద్వారా మద్యం సేవించడాన్ని లేదా అనేది ఈ నూతన పరికరం ద్వారా కన్ఫర్మ్ చేసుకోవచ్చని అన్నారు.

కాలానుగుణంగా పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీని నియంత్రించడానికి, ప్రజలు రోడ్డు ప్రమాదాలకు గురి కాకుండా సురక్షితంగా గమ్యస్థానాలకు చేరడానికి మరియు ట్రాఫిక్/పోలీస్ సిబ్బంది ఎఫెక్టివ్ గా విధులు నిర్వహించడానికి ఈ ట్రాఫిక్ పరికరాలు ఎంతగానో ఉపయోగపడతాయని జిల్లా ఎస్పి అన్నారు. ఈ కార్యక్రమం లో కార్యాలయ ఏ ఒ సతీష్ కుమార్, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన తహసీల్దార్‌గా శ్రీనివాస్ బాధ్యతలు స్వీకరణ




నాగార్జునసాగర్ నియోజకవర్గ ప్రతినిధి, మార్చి27(విజన్ ఆంధ్ర)బి పెద్దవూర మండల నూతన తహసీల్దార్‌గా శ్రీనివాస్ గురువారం బాధ్యతలు స్వీకరించారు.నల్లగొండ జిల్లా చందంపేట మండలం నుండి ఆయన బదిలీపై పెద్దవూర కు వచ్చారు.గతంలో ఇక్కడ పనిచేసిన తహసిల్దార్ సరోజ దేవరకొండ ఆర్డీఓ ఆఫీస్ లో ఏవోగా బదిలీఅయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మార్వో శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటు రెవెన్యూ పరమైన సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు.అనంతరం రెవెన్యూ సిబ్బంది నూతన తహసీల్దార్ కు పుష్పగుచ్చాన్ని అందించి శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ లు దండ శ్రీనివాస్ రెడ్డి,అబీబ్, ధరణి ఆపరేటర్ కంప్యూటర్ ఆపరేటర్ సీనియర్ అసిస్టెంట్,జూనియర్ అసిస్టెంట్,రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హోరాహోరీగా బార్ అసోసియేషన్ ఎన్నికలు

### – అధ్యక్షునిగా శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా మహేష్ గౌడ్

చేవెళ్ల,మార్చి 27 (విజన్ ఆంధ్ర): చేవెళ్ల బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా శ్రీనివాస్ రెడ్డి ఎన్నికయ్యారు. గురువారం చేవెళ్ల కోర్టులో చేవెళ్ల బార్ అసోసియేషన్ ఎన్నికలు జరిగాయి. హోరా హోరీగా జరిగిన ఎన్నికల్లో అధ్యక్షునిగా శ్రీనివాస్ రెడ్డి విజయం సాధించారు. అధ్యక్ష పదవి కోసం పోటి మధుసూదన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి పోటీపడగా శ్రీనివాస్ రెడ్డి విజయం సాధించారు. ప్రధాన కార్యదర్శి పదవికై చేగురి మహేష్ గౌడ్, బురాన్ సత్యానందం పోటీపడగా బురాన్ సత్యానందం పై చేగురి మహేష్ గౌడ్ విజయం సాధించారు. ఉపాధ్యక్షులు ఎం. నర్సింలు, జి.కృష్ణగౌడ్, జాయింట్ సెక్రటరీ కె.యాదగిరిగౌడ్, లైబ్రేరియన్ పి. మల్లేష్, లేడీ రిప్రజెంటేటివ్ జె. గీత వనజాక్షి, ఎగ్జిక్యూటివ్ సభ్యులు ప్రకాశం, సిహెచ్. రవీందర్, ఎన్.ఈశ్వర్, ఎం. శివరాజ్ గౌడ్, ఎం. ప్రదీప్ రెడ్డి లు ఎన్నికయ్యారు. ఎన్నికల్లో విజయం సాదించిన వారికి న్యాయవాదులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి, మహేష్ గౌడ్ లు అధ్యక్షునిగా, ప్రధాన కార్యదర్శిగా ఎన్నిక కావడానికి సహకరించిన న్యాయవాదులకు కృతజ్ఞతలు తెలిపారు.







## 25 % రిబెట్ తో ప్లాట్ల క్రమబద్ధీకరణకు చివరి మూడు రోజులే అవకాశం

గద్వాల మార్చి 27 (వ విజన్ ఆంధ్ర) ఎల్ఆర్ఎస్ స్కీం క్రింద ప్లాట్ల క్రమబద్ధీకరణ కొరకు దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారుల కొరకు ప్రభుత్వం కల్పించిన 25 శాతం రిబేట్ ఈనెల 31 వరకు అవకాశం కల్పించిందని, ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎల్ ఆర్ ఎస్ ప్లాట్ల క్రమబద్ధీకరణకు మరో మూడు రోజుల గడువు మాత్రమే ఉన్నందున జిల్లాలోని అన్ని మున్సిపల్ గ్రామ పంచాయతీలలో ఫీజును చెల్లించి తమ ప్లాట్లను క్రమబద్ధీకరించుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, గడువు ముగిసిన తర్వాత 25 శాతం రిబేటు వర్తించదని తెలిపారు. ఈ అవకాశం కొద్ది రోజులే ఉన్నందున దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. చెల్లింపులు చేసిన వారికి రెండు లేదా మూడు రోజులలో అనుమతులు మంజూరు చేయబడతాయని తెలియజేశారు.

## శ్రీశ్రీశ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయ కమిటీ పాలకవర్గం ప్రమాణ స్వీకారం

యాదాద్రి మార్చి 27 వలిగొండ (విజన్ ఆంధ్ర) మండల పరిధిలోని వెలువర్తి గ్రామంలో శ్రీశ్రీశ్రీ శ్రీదేవి ం భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం గురువారం దేవాలయ ఆవరణలో ఘనంగా దేవాదాయ ధర్మాదాయ శాఖ ఇన్స్పెక్టర్ వెంకటలక్ష్మి చైర్మన్ మరియు ధర్మకర్తలను ప్రమాణ స్వీకారం చేయించారు.నూతన చైర్మన్ గా గంజి అశోక్,ధర్మకర్తలుగా ఎడవెల్లి శివలక్ష్మి రవ్వ నరేందర్ మల్లం హరిప్రసాద్ కలువల లింగస్వామి ప్రమాణ స్వీకారం చేయించారు ఈ సందర్భంగా చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన గంజి అశోక్ మాట్లాడుతూ భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి నాపై నమ్మకంతో ఈ యొక్క దేవాలయ చైర్మన్ గా మరియు మా ధర్మకర్తలను ఎన్నిక చేయడంలో సహకరించినందున మరింత బాధ్యతతో దేవాలయ అభివృద్ధికి పాటుపడతామని ఈ సందర్భంగా వెలువర్తి గ్రామంలో పార్టీలకతీతంగా ప్రజలు దేవాలయాభివృద్ధికి సహకరించాలని కోరారు శ్రీశ్రీశ్రీ



వెంకటేశ్వరస్వామి దేవాలయ కమిటీ చైర్మన్ మరియు ధర్మకర్తల ఎన్నిక సంబంధించి సహకరించిన కాంగ్రెస్ పార్టీ పెద్దలకు ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో వేద పండితులు పోగులకొండ ఆదిత్య శర్మ గ్రామపంచాయతీ కార్యదర్శి వీసం నరేందర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి వెలువర్తి గ్రామశాఖ అధ్యక్షుడు ఉక్కుర్తి స్వామి మల్లం శ్రీనివాస్ బత్తిని సహదేవ్ కాసుల వెంకన్న కొండూరు సాయి నానమల ఉప్పలయ్య వెంకటనారాయణచారి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ రాష్ట్రంలో అందుబాటులోకి రానున్న రెవెన్యూ వ్యవస్థ

### 10.954 త్వరలో గ్రామస్థాయి అధికారుల పోస్టులు

### వి ఆర్ ఓల స్థానాల్లో జి పి ఓల నియామకం

### హర్షం వ్యక్తం చేస్తున్న రెవెన్యూ ఉద్యోగులు

నేలకొండపల్లి మార్చి 27 విజన్ ఆంధ్ర ప్రతినిధి : తెలంగాణ రాష్ట్రంలోని గ్రామాలలో రెవెన్యూ అధికారుల పాలన మళ్ళీ అందుబాటులోకి రానున రానున్నది. రెవెన్యూ శాఖలో గతంలో క్షేత్రస్థాయిలో కీలకంగా వ్యవహరించిన వీఆర్వో, వీఆర్ఏల వ్యవస్థను గత బీఆర్ఎస్ ప్రభుత్వం రద్దు చేసిన విషయం తెలిసిందే. తాము అధికారం లోకి వస్తే తిరిగి పునరుద్ధరిస్తామని ఎన్నికల ముందుప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలన తర్వాత ఆదిశగా చర్యలు చేపట్టింది. ప్రతి రెవెన్యూ గ్రామానికి ఓ అధికారి అందుబాటులో ఉండేలా రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 10,954 గ్రామస్థాయి అధికారి పోస్టులను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంమంజూర్ చేసింది.వాటికి అనుమతినిస్తూ ఆర్థికశాఖ జివో నెంబర్ 41 ద్వారా ఉత్తర్వులు జారీ చేసింది. అయితే, వీఆర్వో పేరును గ్రామ పాలన అధికారి (జిపివో)గా మార్పు చేసింది. గత ప్రభుత్వం ఇతర శాఖలలో సర్దుబాటు చేసిన వీఆర్వో, వీఆర్ఏలను వారి అనుమతితోనే (ఆప్షన్) ద్వారా తిరిగి రెవెన్యూ శాఖకు తీసుకురావాలని నిర్ణయించింది.ఈ నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా 3,750 2, 2,500 వీఆర్వోలు అంటే దాదాపు 6,250 మంది తమ మాతృసంస్థకు తిరిగి వచ్చే అవకాశం ఉంది. రెవెన్యూశాఖకు సంబంధించి క్షేత్రస్థాయిలో వీఆర్వో. వీఆర్ఏ వ్యవస్థ గతంలో ఎంతో కీలకంగా వ్యవహరించేది. కుల, ఆదాయ, నివాస ధ్రువీకరణ పత్రాల జారీకి సంబంధించిన ధరఖాస్తుల పరిశీలన, విచారణతో పాటు భూవ్యవహారాలను అన్నింటిని వీఆర్వోలు పర్యవేక్షించారు. గ్రామాలకు సంబంధించి ఏ సమాచారంమైనా వారి ద్వారానే ఉన్నతాధి రులకు చేరేది. ఇక వీఆర్ఏలు గ్రామాలలో



అందుబాటులో ఉండి ప్రభుత్వ కార్యక్రమాలకు సంబంధించిన సమాచారాన్ని ప్రజలకు చేరవేయడంతో పాటు గ్రామాలను సందర్శించే రెవిన్యూ తో పాటు వివిధ శాఖలఅధికారుల వెంట ఉండి సహకరించేవారు. అయితే, గత బీఆర్ఎస్ ప్రభుత్వం 2020 సెప్టెంబర్లో వీఆర్వో, వీఆర్ఏ వ్యవస్థను రద్దు చేస్తూ అసెంబ్లీ ద్వారా ప్రత్యేక చట్టం తీసుకు వచ్చింది. రెండేళ్ళ తర్వాత వీఆర్వోలుగా పని చేస్తున్న వారందరిని ఇతర ప్రభుత్వ శాఖలలో సర్దుబాటు చేసింది.మరో ఏడాది పాటు వీఆర్ఏలను కొనసాగించిన ప్రభుత్వం 2023 ఆగస్టు 5వ తేదీన వారికి పేస్కేల్ అమలు చేస్తూ వారిని సైతం ఇతర ప్రభుత్వ శాఖలలో సర్దుబాటు చేసింది.ప్రభుత్వ నిర్ణయం పై వీఆర్ఏలలో కొంత మేరకు హర్షం వ్యక్తం అయినా, వీఆర్వోలు మాత్రం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసారు.ఇతర ప్రభుత్వ శాఖలలో కి వెళ్ళినా అయిష్టంగానే పని చేస్తూ రెవెన్యూశాఖ పైననే మక్కువ పెంచుకున్నారు. అయితే, ప్రస్తుత రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వ గ్రామ స్థాయిలో రెవెన్యూ అధికారులు ఉండాలని నిర్ణయించింది.రద్దు చేసిన వీఆర్వో స్థానంలో గ్రామ పాలన అధికారి (జిపివో)ని తీసుకురావాలని నిర్ణయించింది. గత ప్రభుత్వం ఇతర ప్రభుత్వ శాఖలలో సర్దుబాటు చేసిన పూర్వ వీఆర్వోలు, వీఆర్ఏలు రెవెన్యూ శాఖలో చేరేందుకు ఆసక్తి ఉంటే ఆప్షన్ ఇవ్వాలని ఇటీవల పేర్కొంది. ప్రభుత్వ నిర్ణయం మేరకు ఖమ్మంజిల్లాలో 312 మంది వీఆర్వోలు, 207మంది వీఆర్ఏలు తిరిగి రెవెన్యూ వ్యవస్థకు వచ్చేందుకు సుముఖత వ్యక్తం చేసినట్లు తెల్పింది. అదే మాదిరిగా ,మున్సిపల్ వార్డు ఆఫీసర్లుగా వెళ్ళిన మరి కొందరు వీఆర్వోలు తిరిగి రెవెన్యూ వ్యవస్థకు రావాలని నిర్ణయించుకున్నట్లు తెల్పింది. జిల్లాలో దాదాపు 352 రెవెన్యూ గ్రామాలు ఉన్నాయి. ఇతర ప్రభుత్వ శాఖలకు వెళ్ళిన వారందరు తిరిగి గ్రామ పాలన అధికారులుగా వస్తే అపోస్టులను ప్రభుత్వం ఏవిధంగా భర్తీ చేస్తుందనే విషయమై రాష్ట్ర ప్రభుత్వం స్పష్టత చేయాల్సి ఉంది.

–ప్రభుత్వ నిర్ణయం హర్షణీయం –టీవీఆర్వోఎస్ రాష్ట్ర రాష్ట్ర అధ్యక్షుడు గరికె ఉపేంద్రరావు వెల్లడి

గత ప్రభుత్వం రద్దు చేసిన రెవెన్యూ వ్యవస్థను ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం పునరుద్ద రించడం హర్షణీయమని టివి ఆర్వోఎస్ రాష్ట్ర అధ్యక్షుడు 103 ఉపేంద్రరావు గురువారం విజన్ ఆంధ్ర ప్రతినిధితో మాట్లాడుతూ. ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నట్లు చెప్పారు. ఇతర ప్రభుత్వ శాఖలలో బలవంతంగా సర్దుబాటు అయిన పూర్వ వీఆర్వోలు, వీఆర్ఏలను గ్రామ పాలన అధికారులుగా తిరిగి నియమించాలనే రాష్ట్ర ప్రభు త్వ నిర్ణయం ఎంతోసంతోషదాయకమని ఆయన చెప్పారు. రెవెన్యూశాఖలో దక్కిన గౌరవం ఇతర శాఖలలో దక్కడం లేదన్నారు. రెండేళ్ళుగా ఇబ్బం దుల నడుమ విధులను నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్కకు, రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి, రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు, రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రటరీ సిసిఎల్ఏ నవీన్మెట్టల్కు, రెవెన్యూ, ఉద్యోగుల జేఏసి చైర్మన్ లచ్చిరెడ్డికి ఆయన ప్రత్యేక కృతజ్ఞులు తెలిపారు.

## విస్వావసు నామ సంవత్సర నూతన పంచాంగము ఆవిష్కరణ చేసిన బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షులు రామచంద్రారెడ్డి



అలంపూర్ మార్చి 27 (విజన్ ఆంధ్ర) అయిజ పట్టణంలో ధూప దీప నైవేద్య అర్చక సంఘము జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షులు చక్రవర్తి స్వామి ఏర్పాటు చేసిన నూతన పంచాంగ ఆవిష్కరణ కార్యక్రమంకు ముఖ్య అతిధిగా జోగులాంబ గద్వాల జిల్లా బిజెపి మాజీ అధ్యక్షుడు రామచంద్రారెడ్డి ఆవిష్కరణ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ విశ్వావసు నామ సంవత్సరం చాలా బాగుంది అని, ముఖ్యముగా దైవనామం చేసిన వారికి చాలా బాగుటుంది అని, ఈ సంవత్సరం మన భారతదేశం అభివృద్ధిలో శరవేగంగా దూసుకెలుతుందని తెలిపారు. వర్షాలు బాగా కురుస్తాయని, కర్షకులు, కార్మికులు, మహిళా, యువత, వేతన జీవులు, రాజకీయ నాయకులకు, అన్ని వర్గాలకు బాగా ఉండాలని ముక్కోటి దేవతలను కోరుకుంటాం అని వారు అన్నారు. ఈ కార్యక్రమం లో అర్చక సంఘము వనపర్తి జిల్లా అధ్యక్షులు లక్ష్మీ కాంత్ స్వామి, అశోక్ స్వామి, గిడ్డయ్య స్వామి, లక్ష్మణ్ గౌడ్, తెలుగు నర్సింహా, శివ ప్రసాద్, నరసింహా చారి, అర్చకులు పాల్గొన్నారు.

# ఒక్క సీ సీ కెమెరా వందమంది పోలీసులతో సమానం

- నేరనియంత్రణలో కీలకపాత్రపోషిస్తున్నసీసీ కెమెరాలు
- నేలకొండపల్లి సబ్ ఇన్స్పెక్టర్ సంతోష్

నేలకొండపల్లి మార్చి 27( విజన్ ఆంధ్ర) ప్రతినిధి : ఒక్కో సీసీ కెమెరా వందమంది పోలీసులతో సమానమని నేర నియంత్రణలో సీసీ కెమెరాల పాత్ర కీలకమైందని నేలకొండపల్లి ఎస్ ఐ పి.సంతోష్ చెప్పారు.బుధవారం రాత్రి నేలకొండపల్లి మండల పరిధిలోని చెన్నారం గ్రామంలో సీసీ కెమెరాల పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సంతోష్ మాట్లాడుతూ సమాజంలో నేరాలు దొంగతనాలు రోజు రోజుకి పెరుగుతు న్నాయని నేరగాళ్ళను పట్టుకోవటం పోలీసులకు సవాలుగా మారుతుందన్నారు.ఇలాంటి తరుణంలో సీసీ కెమెరాలు ప్రతీ గ్రామంలో ఏర్పాటు చేయటం వలన.నేరాలు జరిగినప్పుడు నేరగాళ్ళను పట్టుకోవడం సులభంగా ఉ ంటుందని ఆయన చెప్పారు. దొంగలను పట్టించడంలో సీసీ కెమెరాలు ఎలకపాత్ర పోషిస్తున్నాయని.ఎంత పెద్ద నేరమైన సీసీ కెమెరాలో నమోదవుతుందని. దాని ఆధారంగా నేరస్థులని తట్టుకోవడం సులభతరం అవుతుందని చెప్పారు. గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటుకు గ్రామ పెద్దలతో పాటు యువత ముందుకు రావడం సంతోషంగా ఉ ందన్నారు.మన గ్రామాన్ని మనమే కాపాడుకోవాలంటూ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా మాజీ సైనికుడు గుండా మధుసూదన్ చౌదరి పది వేలు, బట్ట పోతుల కిరణ్ పది వేలు, గంజికుంట్ల వెంకన్న



పది వేలు, మాజీ సర్పంచ్ మస్తాన్ ఐదు వేలు, చింతనిప్పు సైదులు ఐదు వేలు, మాజీ ఎంపీపీ రచ్చ నరసింహారావు రెండు వేలు,అవుల బాబు జ్ఞాపకార్థం రెండు వేలు,గంజికుంట్ల స్వామి రెండు వేలు, షేక్ మధార్ రెండు వేలు, అర్వపల్లి బ్రహ్మయ్య రెండు వేలు, గంజికుంట్ల ఎర్ర స్వామి వెయ్యి,వంగవీటి క్రాంతి వెయ్యి,రేసు ఉపేందర్ వెయ్యి, రేపాకుల వీరభద్రం ఐదు వందలు,కందకట్ల యశోద ఐదు వందలు చొప్పున విరాళం అందజేశారు.నగదును ఎస్ఐ సంతోష్ సమక్షంలో పొందూరి నాగరాజుకి అందజేశారు.ఈ సందర్భంగా దాతలను ఎస్ ఐ సంతోష్ అభినందించారు.సత్వరమే పనులు మొదలు పెట్టి గ్రామంలో సిసి కెమెరాలు సాధ్యమైనంత తొందరలో ఏర్పాటు చేయాలని నిర్వాహలకు ఎస్ ఐ సంతోష్ సూచించారు.

## బిజెపి ఇచ్చే రంజాన్ తోఫా మాకు వద్దు

### ఐఎన్టియుసి నాయకులు మహబూబ్ అలీ

అచ్చంపేట మార్చి 27( విజన్ ఆంధ్ర) : భారతీయ జనతా పార్టీ" ముస్లింలకు ఇచ్చే రంజాన్ తోపను వ్యతిరేకిస్తున్నట్లు అచ్చంపేట ఐఎన్టీయూసీ తాలూకా అధ్యక్షులు మహబూబ్ అలీ తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ముస్లిం మైనార్టీల మనోభావాలు దెబ్బ తినే విధంగా అగ్ర నాయకులు ఎమ్మెల్యేలు ఎంపీలు మాట్లాడుతున్న సందర్భాలు ఇష్టానుసారంగా ముస్లిం మైనారిటీలకు రిజర్వేషన్లు ఎత్తివేస్తున్నాం అసలు భారతీయ జనతా పార్టీ ముస్లింలకు కల్పిస్తున్న అవకాశాలు ఎజెండా రూపంలో ప్రకటించాలని అన్నారు మైనారిటీలకు రాజకీయ రిజర్వేషన్లు విద్యాపరంగా రిజర్వేషన్లు ఇవ్వండి తర్వాతనే రంజాన్ తోఫా ప్రకటించండి ఇవన్నీ ఎత్తేస్తాం ఇవేవీ మీకువ్వం రంజాన్ తోఫా మాత్రం ఇస్తామనడం విడ్డూరంగా ఉంది మీరిచ్చే రంజాన్ తోఫా కు ఎవరు కూడా ఆశపడడం లేదు. దేశవ్యాప్తంగా మైనారిటీలు వ్యతిరేకిస్తున్నారు చిత్తశుద్ధి ఉంటే ముస్లిం మైనార్టీలకు రిజర్వేషన్లు కల్పించండి భారతీయ జనతా పార్టీ ఎజెండాలో హిందూ సిక్కు బౌద్ధ ముస్లిం భాయ్ భాయ్ గా అని మీ జెండాలో పెట్టి ప్రచారం చేయండి అందరం సమానులమే హిందూ ముస్లిం భాయి భాయి అన్న నినాదంతోటి మీరు రండి మేము మీకు ఆహ్వానం పలుకుతాం ఇది లేకుండా దేశవ్యాప్తంగా ముస్లిం మైనార్టీలను ఇబ్బందులకు గురి చేస్తున్నారు అందుకనే మీరిచ్చే రంజాన్తో ఫోను వెనక్కి వెనక్కి తీసుకోవాలని ఐ ఎన్ టి యు సి తాలూకా అధ్యక్షులు మహబూబ్ అలీ తాలూకా సహాయ కార్యదర్శి ఉస్మాన్ అచ్చంపేట మండల ఐఎన్టీయూసీ ఉపాధ్యక్షులు మౌలానా డిమాండ్ చేశారు



# కొత్త రేషన్ కార్డుల జారీ ఎక్కడ?

### బిజెపి పట్టణ అధ్యక్షుడు కంపాటి భగత్ రెడ్డి

అలంపూర్ మార్చి 27 (విజన్ ఆంధ్ర) : భారతీయ జనతాపార్టీ అయిజ పట్టణ అధ్యక్షులు కంపాటి భగత్ రెడ్డి తన నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు అందరూ ఎంతగానో ఎదురు చూస్తోంది కొత్త రేషన్ కార్డులకే. ఎందుకంటే పదేళ్ల నుంచి కొత్త రేషన్ కార్డులు జారీ చేయలేదు. కొత్త రేషన్ కార్డుల కోసం ప్రభుత్వం ప్రజా పాలన పేరుతో దరఖాస్తులను సేకరించింది. కొంతమంది ఆన్లైన్లో కూడా అప్లై చేసుకున్నారు. ప్రభుత్వ పథకాలు పొందడానికి కొత్తగా పెళ్లయినవారు ఉమ్మడి కుటుంబంలో ఉన్న రేషన్ కార్డ్ నుంచి పేర్లు తొలగిస్తేనే కొత్తకార్డుల కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. ప్రభుత్వం అందించే ప్రతీ సంక్షేమ పథకానికి రేషన్ కార్డు ను ప్రామాణికం చేయడంతో కొత్తకార్డుల కోసం ఎదురుచూపులు తప్పడం లేదు. గత బీఆర్ఎస్ ప్రభుత్వకాలం నుంచి కొత్త కార్డులు అందించకపోగా మార్పులు చేర్పులు నోచుకోని పరిస్థితి. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డుల జారీకి హామీ ఇచ్చినా, రాజకీయ ప్రకటనలే తప్ప సరైన స్పష్టత ఇవ్వడం లేదు.

ప్రస్తుతం ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకానికి సైతం రేషన్ కార్డ్ ఉన్నవారే దరఖాస్తు చేసుకోవాలని మార్గదర్శకాలు విడుదల చేసింది. దీంతో దరఖాస్తుదారుల పరిస్థితి కొండ నాలుకకు మందు వేసుకుంటే ఉన్న నాలుక ఊడిపోయిన చందంలా మారినట్లయింది. రాష్ట్ర వ్యాప్తంగా ఎంతో మంది కొత్తగా వివాహం అయినవారు రేషన్ కార్డ్ పొందేందుకు, తమ తల్లిదండ్రులతో ఉన్న



తమ పేర్లను తొలగించుకున్నారు. కొత్తరేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్నారు. కొత్తవి రాకపోగా, ఉన్న పాత రేషన్ కార్డ్ లో పేరు డిలీట్ కావడంతో ప్రభుత్వం అందించే సీఎంఆర్ఎఫ్, ఆరోగ్యశ్రీ, ఇందిరమ్మ ఇండ్లు, తదితర గ్యారంటీలతో పాటు తాజాగా ప్రభుత్వం ప్రకటించిన రాజీవ్ యువ వికాసం పథకం సైతం పొందలేకపోతున్నామని యువకులు, ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొత్త రేషన్ కార్డులు జారీ చేసే విషయం ఎలా ఉన్నా, కనీసం ఆ కార్డుల్లో మార్పులు, చేర్పులు చేసేందుకు కూడా అవకాశం లేకపోవడంతో పేదవారు నష్టపోతున్నారని అన్నారు.

కొత్త రేషన్ కార్డుల జారీ అనేది నిరంతర ప్రక్రియ అని ప్రజలను మోసగిస్తున్నారు. ఇలాగే ప్రజలను మోసగిస్తే, గత బి.ఆర్.ఎస్ కు పట్టిన గతే ప్రస్తుత కాంగ్రెస్ కు పడుతుందని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి జి వెంకటేష్ యాదవ్, ఉపాధ్యక్షులు లక్ష్మణ్ గౌడ్, జిల్లా బీసీ మోర్చా కార్యవర్గ సభ్యులు లక్ష్మాచారి, జి.రఘు, జింకాలి వెంకటేష్, జి.వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

# సర్కార్ భూమిని కాపాడండి -తాహసిల్దారును కోరిన యువకులు

పాలకుర్తి, మార్చి 27 (విజన్ ఆంధ్ర): కోట్లాది రూపాయల విలువైన సర్కార్ భూమి కబ్జాలకు గురవుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని యువకులు ఆవేదన చెందుతున్నారు. సర్కారు భూములను కబ్జా కోరుల నుంచి కాపాడాలని తాహసిల్దార్ ను కలిసి విన్నవించుకున్న సంఘటన గురువారం చోటుచేసుకుంది. పాలకుర్తి మండలం వావిలాల రెవిన్యూ పరిధిలోని 772 సర్వే నంబర్ లో పది ఎకరాల 20 గుంటల సర్కార్ భూమి ఉంది. గ్రామానికి ఆనుకొని ఉన్న ఈ భూమి విలువ కోట్లల్లో ఉంటుందని యువకులు తెలిపారు. ఈ భూమిని గ్రామానికి చెందిన పలువురు కబ్జాలకు పాల్పడుతున్నారని దీనిని కాపాడాలంటూ పాలకుర్తి తహసిల్దారును కలిసి తమగూడును వెల్లబోసుకున్నారు. కోట్లాది రూపాయల విలువైన సర్కార్ భూమిని కాపాడాలని లేకుంటే ఉ



ద్యమిస్తామని యువకులు తాహసిల్దారును హెచ్చరించారు. దీంతో తాహసిల్దార్ పి శ్రీనివాస్ భూమిని కాపాడుతామని యువకులకు హామీ ఇచ్చారు. సిపిఎం మండల కార్యదర్శి మాచర్ల సారయ్య ఈ సందర్భంగా మాట్లాడుతూ అధికారులు ప్రభుత్వం భూమిని కాపాడుకుంటే నిరుపేదల గుడిసెలకు జెండాలు పాతుతామని హెచ్చరించారు.

## ఆస్తిపన్ను చెల్లింపునకు వన్‌టైం సెటిల్మెంట్ స్కీం...
### ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి
### జంట కార్పోరేషన్ల మున్సిపల్ కమిషనర్లు త్రిలేశ్వర్ రావు,శైలజ



మేడిపల్లి,మార్చి26(విజన్ ఆంధ్ర) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆస్తిపన్ను చెల్లింపునకు వన్‌టైం సెటిల్మెంట్ స్కీం అందుబాటులోకి తీసుకవచ్చిందని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జంట కార్పోరేషన్లు ఫీర్జాదిగూడ,బోడుప్పల్ మున్సిపల్ కమిషనర్లు త్రిలేశ్వర్ రావు,శైలజ కోరారు.మున్సిపాలిటీల్లో ఆస్తి పన్ను బకాయిదారులకు ప్రభుత్వం వన్‌టైం సెటిల్మెంట్ స్కీంను ప్రకటించిందన్నారు. మున్సిపాలిటీల్లో ఆస్తి పన్ను బకాయిలు భారీగా పేరుకుపోతుండడంతో నిధుల కొరత ఏర్పడి అభివృద్ధికి విఘాతం కలుగుతోంది. ఈ నేపథ్యంలో బకాయిల చెల్లింపునకు మున్సిపల్ శాఖ వన్‌టైం సెటిల్మెంట్ స్కీంను అందుబాటులోకి తెచ్చింది. ఈ మేరకు సీడీఎంఏ కార్యాలయం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది.2024- 2025 వ ఆర్థిక సంవత్సరానికి ముందు బకాయి ఉన్న ఆస్తి పన్నును ఈ నెల 31లోపు ఒకేసారి చెల్లిస్తే 90శాతం వడ్డీ మాఫీ వర్తిస్తుంది. కేవలం 10శాతం వడ్డీతో బకాయి మొత్తాన్ని చెల్లించే అవకాశాన్ని కల్పించింది. కాగా ప్రభుత్వం కల్పించిన వన్‌టైం సెటిల్మెంట్ స్కీంతో బకాయిలు వసూలయ్యే అవకాశం ఉ ందని మున్సిపల్ అధికారులు భావిస్తున్నారు. కాగా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని గడువులోపు బకాయిలు చెల్లించి పట్టణాభివృద్ధికి సహకరించాలని కోరారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన చల్మెడ





వేములవాడ మార్చి 26 (విజన్ ఆంధ్ర) కోనరావుపేట మండలం నిమ్మపల్లి గ్రామానికి చెందిన జనార్ధన్ రెడ్డి గారి సతీమణి అమరం లత గుండెపోటుతో ఇటీవల మరణించగా బుధవారం వారి కుటుంబ సభ్యులను బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు పరామర్శించారు. వారి వెంట మండల అధ్యక్షుడు మల్యాల దేవయ్య, నాయకులు రాఘవరెడ్డి, ప్యాక్స్ చైర్మన్ బండ నర్సయ్య, నాయకులు ప్రతాప్ రెడ్డి, బాల్ రెడ్డి,సాగర్,ఎల్లయ్య, దేవయ్య, శేఖర్, రవి, శివతేజ, తదితరులు ఉన్నారు.

# రిజర్వేషన్ బిల్లుకు అవరోధాలు రాకుండా కేంద్రం ఆమోదించేలా పకడ్బందీ వ్యూహాన్ని బీసీలు అనుసరించాలి

**బీసీ రిజర్వేషన్ బిల్లు పార్లమెంట్ ఆమోదంలో జాప్యం జరిగితే బీసీ సంఘాల ఉద్యమం ఉధృతం అవుతుంది**

**ఇల్లు అలుకగానే పండుగ కాదు పార్లమెంట్లో బిల్లు ఆమోదంకై పూర్తి బాధ్యత ప్రభుత్వం వహించాలి**

**పొలాస నరేందర్ అధ్యక్షులు ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం**



వేములవాడ మార్చి 26 (విజన్ ఆంధ్ర) అసెంబ్లీలో ఈనెల 19న ఏకగ్రీవంగా ఆమోదం పొందిన 42 శాతం బీసీలకు రాజకీయంగా స్థానిక సంస్థలలో, విద్యా,ఉపాధి, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు కల్పించుటకై ఆమోదించిన బిల్లుకు కేంద్రంలో ఎలాంటి అవరోధాలు రాకుండా ,ఈ పార్లమెంట్లోనే కేంద్రం ఆమోదించేలా పకడ్బందీగా వ్యూహాన్ని అనుసరించాలని రాష్ట్రంలోని బీసీ సంఘాలను ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు పొలాస నరేందర్ కోరారు. అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధుల సహకారంతో చట్ట బద్దముగా, శాస్త్రీయంగా, ఆమోదం పొందుటకు గాను, అన్ని బీసీ కుల సంఘాలు బీసీ సామాజిక వేత్తలు, మేధావులు ఉద్యోగ, వ్యాపార, వ్యవసాయ సంఘాలతో పాటుగా,అన్ని వర్గాలకు చెందిన బీసీలు ,రాజకీయాలకు అతీతంగా, సమిష్టిగా, కేంద్ర ప్రభుత్వముపై ఒత్తిడి తెచ్చే విధంగా,పార్లమెంటులో బీసీ రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందేలా కృషి చేయాలని నరేందర్ బీసీ సంఘాలను కోరారు. తమిళనాడు ముఖ్యమంత్రి కీ!! శే!! జయలలిత బీసీ రిజర్వేషన్లు సాధించేంత వరకు, పార్లమెంట్ ఆమోదం పొందేవరకు ఢిల్లీలోనే ఉన్నారని నరేందర్ గుర్తు చేస్తూ, అదే తరహాలో అఖిల పక్ష నేతలను వెంటబెట్టుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీలో మకాం పెట్టాలని, సిఎంకి మద్దతుగా, వారికి అండగా బీసీ సంఘాలు ఎల్ల వేళల ఉంటారని ,42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ చేసిన చట్టాన్ని త్వరిత గతిన అమలు చేసేందుకు కృషి చేయాలని బీసీ సాధికారిత సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు పొలాస నరేందర్ అన్నారు.. రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపిన బీసీ రిజర్వేషన్ బిల్లును కేంద్ర ప్రభుత్వం త్రికరణ శుద్ధితో పార్ల మెంటు లో బిల్లు పెట్టి ఆమోదం తెలిపి,గౌరవ రాష్ట్రపతిచే ఆమోద ముద్ర వేయించి, భవిష్యత్ లో ఎలాంటి చట్టపరమైన చిక్కులు రాకుండా ,శాస్త్రీయంగా చట్టబద్ధమైన రిజర్వేషన్లు కల్పించాలని కేంద్ర ప్రభుత్వంను పొలాస నరేందర్ కోరారు..

బీసీల అభ్యున్నతి కొరకు పదే,పదే మాట్లాడుతున్న వివిధ రాజకీయ పార్టీలు తమ చిత్తశుద్ధిని నిరూపించుకునే అవకాశం వచ్చిందని, పార్ల మెంటు లో బిల్లు ఆమోదం పొందేలా కృషి చేయాలని,42 శాతం రిజర్వేషన్లు చట్టబద్ధంగా పొందిన వెంటనే స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాలని,స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడంలో జరిగే జాప్యం వలన గ్రామాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వ నిధులు రావడం లేదని నరేందర్ అన్నారు..

# పదవ తరగతి పరీక్ష కేంద్రాలను, అయిజ పోలీస్ స్టేషన్ ను సందర్శించిన జిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు

అలంపూర్ మార్చి 26(విజన్ ఆంధ్ర) : అయిజ: జోగులాంబ గద్వాల జిల్లా అయిజ పట్టణం లోని పదవ తరగతి పరీక్షలు జరుగుతున్న ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలను, ఉత్తనూరు ఉన్నత పాఠశాల కేంద్రాలను సందర్శించి పరీక్షా సరళిని పరిశీలించారు. పరీక్షలు నిర్వహిస్తున్న అధికారులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎక్కడ కూడా ఏలాంటి లోపాలు ఉండకుండా పర్యవేక్షణ చేయాలని అన్నారు. అన్ని పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశాం అని, పరీక్షా సమయంలో విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా విద్యా శాఖ అధికారులతో పోలీసు అధికారులు సమన్వయం చేసుకుంటు ఏలాంటి సమస్యలు తలెత్తకుండా పరీక్షలు నిర్వహణ ఉండాలని ఆదేశించారు.అలాగే పరీక్షా కేంద్రాలలోనికి సెల్ఫోన్లు ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించకూడదని , దగ్గర్లో ఉ న్న జిరాక్స్ సెంటర్లు, ఇంటర్నెట్ సెంటర్లను పరీక్ష పూర్తి అయ్యేంతవరకు మూసి ఉంచే విధంగా సిబ్బంది పర్యవేక్షించాలని ఆదేశించారు.

అయిజ పోలీస్ స్టేషన్ సందర్శన

10 వ తరగతి కేంద్రాలను సందర్శించి పరిశీలించిన అనంతరం జిల్లా ఎస్పీ అయిజ పోలీస్ స్టేషన్ ను సందర్శించి పోలీస్ స్టేషన్ పరిసరాలను, రికార్డ్ లను, సిబ్బంది నిర్వహిస్తున్న విధులను పరిశీలించారు. అందులో భాగంగా సిబ్బంది తో మాట్లాడుతూ వారు ఏ ఏ విధులు నిర్వహిస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. ఏవైనా సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు. అన్నీ రకాల విధుల పట్ల సిబ్బంది అవగాహన కలిగి ఉండాలని, గ్రామాలలో ప్రజలతో లైసనింగ్ మెయింటేన్ చేస్తూ నేరాలకు సంబంధించిన ముందస్తు సమాచారం సేకరించాలని అన్నారు. ఫిర్యాదు దారులతో గౌరవం తో మెలుగుతూ బాధ్యతగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. పరిసరాలను పరిశీలించి స్టేషన్ ఆవరణం లో ఆహ్లాదకరమైన వాతావరణం ఉండాలని, పరిసరాలను ఎల్లప్పుడూ పరిశు భ్రంగా ఉంచుకోవాలని ఎస్సై శ్రీనివాస్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో డి.ఎస్పివై మొగిలయ్య, శాంతి నగర్ సీఐ టాటా బాబు,ఎస్సై శ్రీనివాస్,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.





# ఆధార్ బేస్డ్ అటెండెన్స్ విధాన జీవోను విరమించుకోవాలి..

## ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు అరశం స్వామి

రేగొండ,మార్చి 26 (విజన్ ఆంధ్ర) రాష్ట్ర ప్రభుత్వం తీసుకొస్తున్న జీవో ఆధార్ బేసిడ్ అటెండెన్స్ విధానం వైద్య ఆరోగ్యశాఖలో వివిధ శాఖలో పనిచేస్తున్న సిబ్బందిని వేధించడమే అవుతుందని ప్రజాఆరోగ్య వైద్య ఉద్యోగుల ఐ ఎన్ టి ఎస్ సి- 3194 యూనియన్ జిల్లా అధ్యక్షులు అరిశం స్వామి అన్నారు. విద్యాశాఖలో కొత్తగా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆధార్ బేసుడ్ అటెండెన్స్ సిస్టమ్ వైద్య ఆరోగ్య శాఖలో విధులు నిర్వర్తి స్తున్న వివిధ క్యాడర్ లో పనిచేస్తున్న సిబ్బందిని వేదించ దానికే అని ప్రజరోగ్య వైద్య ఉద్యోగుల యూనియన్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు అరిశం. స్వామి ఆవేదన వెలిబుచ్చారు.బుధవారం రేగొండ మండల కేంద్రంలో జిల్లా కార్యవర్గ సమావేశంలో వివిధ శాఖలో విధులు నిర్వహిస్తున్న సిబ్బందితో ఏర్పాటు చేసిన సందర్భంగా మాట్లాడుతూ, హెల్త్ డిపార్ట్మెంట్ లో ఆధార్ బేసుడ్ అటెండెన్స్ సిస్టమ్ పెట్టాలని డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ సర్కులర్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధి కారులకు పంపించడం పారా మెడికల్ సిబ్బందిని మానసికంగా ఇబ్బంది కి గురిచేయడమేనని స్వామి అన్నారు. వైద్య ఆరోగ్య శాఖలో అమల్లో పెట్టినటు వంటి జి ఓ నంబర్ 142 ను తాత్కాలికంగా నిలిపివేసిన ఇట్టి జిఓ ను ప్రభుత్వం వెనక్కి తీసుకొని పూర్తిగా రద్దుచేయాలని ప్రభుత్వమును డిమాండ్ చేసినారు. వైద్య సిబ్బందిని అటు ప్రభుత్వం, ఇటు అధికారులు ఎలాంటి వేదింపులకు గురి చేయకుండా ఐ ఎన్ టి యు సి -3194 యూనియన్ అండగా నిలిచి పోరాడుతుందని అన్నారు. వైద్య ఆరోగ్యశాఖలో విధులు నిర్వహిస్తున్న వైద్య సిబ్బందిని ఇబ్బంది పెట్టే ప్రయత్నం మానుకోవాలని ఈ సందర్భంగా కోరారు. ఈ



కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపెల్లి రవీందర్ గౌడ్, జాయింట్ సెక్రటరీ ఎరబాటిరామారావు,ఆర్గనైజింగ్ సెక్రటరీ బీ.సుధ, వైస్ ప్రెసిడెంట్ ఎం. వసంత,ఓ శాంత. సుగుణ, దీనా, జ్యోత్స్న, జె. లత, శారద తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగాన్ని గౌరవించుకుందాం

## యువ నాయకుడు శ్రీనుబాబు



ముత్తారం,మార్చి 28(విజన్ ఆంధ్ర) : ఏఐసీసీ, టిపిసిసి ఆదేశాల మేరకు రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు నాయకత్వంలో ముత్తారం మండలం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముత్తారం మండల కేంద్రములో జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ అభియాన్ సన్నాహక సమావేశంలో తెలంగాణ ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ ఛైర్మెన్ మంథని నియోజకవర్గ కో–ఆర్డినేటర్ జంగా రాఘవ రెడ్డి,దుద్దిల్ల శ్రీను బాబు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జంగా రాఘవ రెడ్డి,దుద్దిల్ల శ్రీను బాబు మాట్లాడుతు మహాత్మాగాంధీ ,అంబేద్కర్,రాజ్యాంగాన్ని గౌరవించుకుందాం అన్నారు. ఈ మూడు సూత్రాల మీద దేశం మొత్తం మీద కార్యక్రమం జరుగుతుంది అన్నారు.ముత్తారం మండల కేంద్రంలో జై బాపు, జై భీమ్,జై సంవిధాన్ కార్యక్రమానికి హాజరై కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. కేంద్రంలోని అమిత్ షా,బీజేపీ ప్రభుత్వం,రాజ్యాంగాన్ని,రాజ్యాంగ నిర్మాతలను అవమానిస్తోందని ఆరోపించారు.ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవడానికి రాహుల్ గాంధీ జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదానికి పిలుపునిచ్చారని రాహుల్ గాంధీ ఆదేశాలనుసారం నాయకులు కార్యకర్తలు,ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం,మండల అధ్యక్షుడు దొడ్ల బాలాజీ,మాజీ జెడ్పిటిసి జగన్ మోహన్ రావు,ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు మద్దెల రాజయ్య, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నరేష్ కుటుంబానికి పదివేల ఆర్థిక సహాయం



స్టేషన్ ఘన్ పూర్, మార్చి 27 (విజన్ ఆంధ్ర): ఇటీవల ప్రమాదవశాత్తు తాటి చెట్టు పైనుంచి పడి మృతి చెందిన జనగామ జిల్లా చిల్పూర్ మండలం శ్రీపతి పల్లికి చెందిన కొయ్యడ నరేష్ కుటుంబానికి తెలంగాణ గౌడ సంఘం రూ.10 వేల ఆర్థిక సహాయం అందించారు. రాష్ట్ర అధ్యక్షులు పల్లె లక్ష్మణ్ రావు ఆదేశాల మేరకు జనగామ జిల్లా అధ్యక్షుడు గడ్డం రాజు ఆధ్వర్యంలో మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పట్టపురం ఏకాంతం, రాష్ట్ర కార్యదర్శులు తీగల లక్ష్మణ్, జనగాం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ
ప్రభుత్వము నుండి వచ్చే తక్షణ సహాయం 25 వేలు, చనిపోతే ఇచ్చే 10 లక్షల ఎక్స్ గ్రేషియా మంజూరు చేసి కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు. ప్రమాదాలు జరగకుండా సేఫ్టీ మోకులను గీత కార్మికులకు వెంటనే ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో శ్రీపతి గోపి, జనగాం యాదగిరి, కొయ్యడ రామదాసు, సారా వెంకటయ్య, తాళ్ల పెల్లి జగన్నాథం, రంగు రమేష్ రంగు హరీష్, తడ వెంకన్న, యాదగిరి, కోయడ చంద్రమౌళి, ముత్యం రాజే, బత్తిని సాంబరాజు తదితరులు పాల్గొన్నారు.

# పంటల నమోదు తప్పని సరిగా చేసుకోవాలి

## సొసైటీ గోడౌన్ తనిఖీ చేసిన జేడీఏ



కారేపల్లి,మార్చి 27(విజన్ ఆంధ్ర) : రైతులు తప్పని సరిగా పంటల నమోదు చేయించుకోవాలని జిల్లా వ్యవసాయాధికారి పుల్లయ్య రైతులకు సూచించారు.గురువారం కారేపల్లి సొసైటీ ఎరువుల గోడౌన్‌ను జేడీఏ తనిఖీ చేశారు. యూరియా,డీఏపీ నిల్వలను పీవోఎస్(పాయింట్ ఆఫ్ సేల్స్) మిషన్ ఫిజికల్ స్టాక్‌ను పరిశీలించి సంతృప్తిని వ్యక్త చేశారు. ఈసందర్భంగా జేడీఏ మాట్లాడుతూ పంటల నమోదు రైతులకు ఎంతో లాభదాయకమన్నారు. తమ పంటలను ప్రభుత్వ రంగ సంస్థలకు అమ్మకానికి ఎంతో ఆన్‌లైన్ నమోదు అవసరమన్నారు.పంటల విస్తరణ అనుసరించి ప్రభుత్వం వ్యవసాయ ప్రణాళిక తయారు చేస్తుందన్నారు.కారేపల్లి సొసైటీ విస్తరణ పరిధి ఎక్కువ ఉందని,రైతులకు ఎరువులు,విత్తనాలు అందించటానికి మరో రెండు విక్రయ కేంద్రాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఎరువులను రైతులకు అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకోవాలని సొసైటీ కార్యదర్శికి సూచించారు. జేడీఏ వెంట ఏవో బీ. అశోక్‌కుమార్,ఏఈవో బీ.నరేష్,కార్యదర్శి బొల్లు హనుమంతరావు,గోడౌన్ ఇంచార్జి ముండ్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టం ఉల్లంఘన

- 1970 మరికల జెడ్ లో ఉన్న సర్వే నెంబర్లుమాయం

-సమాచార హక్కు చట్టం సెకండ్ అపిల్ వెళ్తున్న... జి ఎస్ పి రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి



వెంకటాపురం (నూగూరు) మార్చి 27( విజన్ ఆంధ్ర): సమాచార హక్కుచట్టం 2005 చట్టాన్ని ఉల్లంఘించిన అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పూనెం సాయి డిమాండ్ చేశారు. గురువారం పాత్రికేయుల ముఖాముఖి సమావేశంలో జి.ఎస్.పి రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి ప్రసంగిస్తూ.వెంకటాపురం మండలం రెవిన్యూ గ్రామమైన మరికల (జెడ్) గల కొన్ని సర్వే నెంబర్ లపై ఫిబ్రవరి 27న సమాచారం హక్కు 2005 చట్ట ప్రకారంగా 1970 నుండి నేటి వరకు సమాచారం హక్కు చట్టం ద్వారా అడిగితే 2011 నుండి రికార్డులు ఉన్నాయని అధికారులు చెప్పడం విడ్డూరమని ఎద్దేవా చేశారు.రెవిన్యూ కార్యాలయంలో 1970 రికార్డు లేకపోవడం ఏంటని ప్రశ్నించారు. అదే సర్వే నెంబర్లు గతంలో ప్రభుత్వ భూమి అయినప్పటికీ ప్రస్తుత కాలంలో అది ఒక గిరిజనేతరుడి కబంధ హస్తాలలో ఉందని ఆరోపించారు.ఏజెన్సీ ప్రాంతంలో 1970 నుండి రెవిన్యూ రికార్డు ఏమైందని ఆయన మండిపడ్డారు. దీనిపై గొండ్వానా సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో సెకండ్ అప్లికు వెళ్తామని న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని ఆయన అన్నారు. సమాచార హక్కు చట్టాన్ని ఉల్లంఘించిన సంబంధిత రెవెన్యూ అధికారుల పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.సమాచార హక్కు చట్టాన్ని కూని చేస్తూ గిరిజనేతర్లకు అక్రమ పట్టాలు చేస్తూ అధికారులు డబ్బుల వసూలకు పాల్పడుతున్నారని ఆరోపించారు.మరికాల జెడ్ అక్రమ పట్టాలపై త్వరలో న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని మీడియా ముఖంగా తెలిపారు.



# గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలి

## ఇంటి పన్ను వందశాతం పూర్తి చేయాలి

## డివిజన్ పంచాయతీ అధికారి సతీష్ కుమార్

ముత్తారం,మార్చి 28(విజన్ ఆంధ్ర) ముత్తారం మండలంలోని ఓడేడు గ్రామపంచాయతీని డివిజనల్ పంచాయతీ అధికారి సతీష్ కుమార్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.గ్రామంలో పర్యటించి జరుగుచున్న పారిశుద్ధ్య పనులను, తదితరులు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్యదర్శి తో మాట్లాడుతూ ప్రతి ఇంటి నుంచి చెత్త సేకరణ జరగాలని సెగ్రిగేషన్ షెడ్ లో ప్రక్రియ జరుగుతుంది వర్మీ కంపోస్ట్ తయారు చేయాలని అన్నారు. ప్లాస్టిక్, డ్రై వేస్ట్ నో అమ్మి వచ్చిన డబ్బులను గ్రామపంచాయతీ ఖాతాలో జమ చేయాలని అన్నారు. ఇంటి పన్ను వనూలు వందశాతం పూర్తి చేయాలని సూచించారు.గ్రామపంచాయతీ లో నిరంతర పరిశుద్ధ కార్యక్రమల నిర్వహణ,గ్రామ ప్రజలకు నీటి ఎద్దడి రాకుండా మంచి నీటి సరఫరా పై ప్రత్యేక శ్రద్ధతో నిర్వహించాలని ఆదేశించినారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు.

# మున్సిపాలిటీ కార్మికుల వేతనాలు వెంటనే చెల్లించాలి

## ...బీఆర్ఎస్ నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు మారేపల్లి ప్రసాద్

స్టేషన్ ఘన్ పూర్, మార్చి 26 (విజన్ ఆంధ్ర): నాలుగు నెలలుగా పెండింగులో ఉన్న మున్సిపాలిటీ కార్మికుల వేతనాలు వెంటనే చెల్లించాలని బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు మారేపల్లి ప్రసాద్ డిమాండ్ చేశారు. బుధవారం మున్సిపాలిటీ కార్మికులతో సమావేశమైన అనంతరం ఆయన మాట్లాడుతూ చాలి చాలని జీతాలతో కుటుంబాలను నెట్టుకొస్తున్న కార్మికులకు నాలుగు నెలల జీతాలు రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపాలిటీ కార్మికుల సమస్యలను పట్టించుకోకుండా కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. తక్షణమే వేతనాలు చెల్లించాలని లేనిపక్షంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని ఎమ్మెల్యే, ఎంపీలను అడ్డుకుంటామని హెచ్చరించారు.
ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి మున్సిపల్ కార్మికుల సమస్యను పరిష్కరించాలని లేనిపక్షంలో మాజీ ఎమ్మెల్యే రాజయ్య ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తామని అన్నారు.



# కోటంచ స్వామి ఆలయ పునర్నిర్మాణ పనులను సందర్శించిన..దేవాదాయ స్థపతి వళ్ళి నాయక్



రేగొండ,మార్చి 27 (విజన్ ఆంధ్ర)భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం కొడవటంచ గ్రామంలో ప్రసిద్ధిగాంచిన సుప్రసిద్ద శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానములో పునర్నిర్మాణ గర్భగుడి భాగంలో అభివృద్ధి పనులను దేవాదాయ ధర్మాదాయ శాఖ స్థపతి వళ్ళి నాయక్ గురువారం సంబంధిత అధికారులతో ఆలయాన్ని సందర్శించారు.భూపాలపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆలయ పునర్ నిర్మాణానికి ప్రత్యేక భక్తిశ్రద్ధలతో రాష్ట్ర ప్రభుత్వం నుంచి నిధులను తెప్పించారు. కొడవటంచ లక్ష్మీనరసింహస్వామి ఆలయా పునర్నిర్మాణ పనులకు గర్భగుడి పైకిలేపి రు.12 కోట్ల 15 లక్షల నిధులతో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ప్రత్యేక కృషితో నిర్మాణ పనుల నిర్మాణాలను కొనసాగిస్తున్న నేపథ్యంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ స్థపతి నాయక్ సందర్శించి పలు సూచనలు చేశారు. ఆలయ పునర్నిర్మాణ పనులలో భాగంగా ఆలయాన్ని వళ్ళినాయక్ సందర్శించి గర్భ ఆలయ పునర్నిర్మాణం కి తగు సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగింది.వారి వెంట దేవాదాయ శాఖ ఎస్ఈ దుర్గాప్రసాద్, డి ఈ రమేష్ లు ఆలయం మొత్తం పరిశీలించి, స్వామి గర్భగుడి భూమి పైన వెలిసి ఉండగా, ముందుగా స్వామి వారిని వారు సందర్శించుకున్నారు. అనంతరం ఆలయా చుట్టుపక్క నిర్మాణ పనులను పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయకార్యనిర్వాహణాధికారి యస్. మహేష్, ఆలయ చైర్మన్ ముల్కనూరి భిక్షపతి, స్వామి భక్తుడు పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్న ఎన్ఎస్ఆర్ సంస్థల అధినేత నాయినేని సంపత్ రావు, గ్రామపెద్దలు కొలుగూరి సంపత్ రావు,జి శివాజీ,డి కోటేశ్వర్ రావు , సాంబారి కమలాకర్ రావు, ఆలయ అసిస్టెంట్ కొమ్మురాజు రవి, గోరంట్ల శ్రావణ్, సొన్నాయిల సుధాకర్,నాగుల సుదర్శన్, బోసు రవి, ఆలయ కమిటీ సభ్యులు తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

# చేతనైతే పాతబస్తీలో పన్నులు వసూలు చేయండి

## శ్రీరాములు యాదవ్ అందెలలి

## పేద ప్రజలపై వేసిన ఇంటి పన్నుల భారం వెంటనే తగ్గించాలి





హైదరాబాద్ విజన్ ఆంధ్ర మార్చి 27 : మహేశ్వరం నియోజకవర్గం మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు భిక్షపతి చారి, ముఖేష్ వంజరి ఆధ్వర్యంలో పేద ప్రజల పై పెంచిన ఇంటి పన్నుల భారం తగ్గించాలని డిమాండ్ చేస్తూ మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ఎదుట రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇన్చార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షులు బొక్క నర్సింహారెడ్డి హాజరై తమ మద్దతును తెలిపారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ పేద, మధ్య తరగతి ప్రజలపై ఇంటి పన్నుల రూపంలో కాంగ్రెస్ ప్రభుత్వం పెను భారం మోపుతుందని ధ్వజమెత్తారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో కూడా పెంచిన పన్నులపై భారతీయ జనతా పార్టీ పోరాటం చేసిందని, అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ కూడా పోరాటం చేసిందని గుర్తు చేశారు. కానీ ఇప్పుడు అదే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 15 నెలలలో అప్పటి బి ఆర్ ఎస్ కంటే అధికంగా పన్నులు వసూలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నియోజకవర్గ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి కి పేద ప్రజలపై చిత్తశుద్ధి ఉంటే వెంటనే ప్రజల పక్షాన రోడ్డెక్కి పోరాటం చేయాలని డిమాండ్ చేశారు. చేతనైతే కాంగ్రెస్ ప్రభుత్వం పాతబస్తీలో అధికారులను ఇంటింటికి తిరుగుతూ పన్నులు వసూలు చేసేలా ఆదేశాలు జారీ చేయాలని డిమాండ్ చేశారు. పెంచిన ఆస్తి పన్నును వెంటనే తగ్గించకపోతే తమ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కొలను శంకర్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు పెండ్యాల నరసింహ, కీసర గోవర్ధన్ రెడ్డి, నీలా రవి నాయక్, మద్ది సబితా రాజశేఖర్ రెడ్డి, ఇంద్రవత్ రవి నాయక్, కీసర హరినాథ్ రెడ్డి, కీసర కృష్ణారెడ్డి, ఎం బాలకృష్ణ, చవ్వ శ్రవణ్ కుమార్, భీమ్ రాజ్, గౌరీ శంకర్, అనిత ప్రభాకర్ రెడ్డి, మల్లేష్ ముదిరాజ్, విజయలక్ష్మి రాజు,నాయకులు గాజుల మధు, సోమేశ్వర్, సూల ప్రభాకర్, ధ్యాసాని తిరుపతిరెడ్డి,చింతల రాఘవేందర్ ముదిరాజ్, శ్రీనివాస్ నాయక్, గోలి శ్రీనివాస్ రెడ్డి, బుచ్చి రాములు, విక్కీ సాగర్, సత్తయ్య, సుధాకర్ నేత, కొత్త రాజేష్ రెడ్డి, రవీందర్ రెడ్డి, నిఖిల్ సింగ్, మనీష్ ముదిరాజ్ కాలనీ వాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జాన్ వెస్లీ అక్రమ అరెస్టు నిరసిస్తూ సీఎం దిష్టిబొమ్మ దగ్ధం

నేలకొండపల్లి మార్చ్27(విజన్ ఆంధ్ర)ప్రతినిధి రామోజీ ఫిలిం సిటీ యాజమాన్యం పేదల భూములను ఆక్రమించుకోవడాన్ని నిరసిస్తూ అట్టి భూములను తిరిగి పేదలకు పంచాలని డిమాండ్ చేస్తూ గురువారం రంగారెడ్డి జిల్లా కేంద్రంలో సిపిఐ(ఎం) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన కలెక్టర్ ముట్టడి కార్యక్రమంలో పోలీసులు పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ తో పాటు పార్టీ నాయకులను అక్రమంగా అరెస్టుచేయడాన్ని నిరసిస్తూ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. తొలుత పార్టీ కార్యాలయం నుండి ప్రదర్శనగా బయలుదేరి పొట్టి శ్రీరాములు సెంటర్ కు చేరుకున్నారు. ఈ సందర్భంగా పార్టీ మండల కార్యదర్శి కె.వి రామిరెడ్డి మాట్లాడుతూ పేదలకు పంచి ఇచ్చిన వేలాది ఎకరాలను రామోజీ ఫిలిం సిటీ యాజమాన్యం ఆక్రమించుకున్న పట్టించుకోని ప్రభుత్వం తిరిగి పేదలకు పంచాలని డిమాండ్ చేస్తూ పార్టీ ఆధ్వర్యంలో పోరాడుతున్న నాయకులను మాత్రం అరెస్టులు చేయడం ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిదర్శనం అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పునరాలోచన చేసి రామోజీ ఫిలిం సిటీ యాజమాన్యం కబ్జా చేసిన పేదల భూములను తిరిగి వారికి అప్పగించాలని, రామోజీ ఫిలిం సిటీ యాజమాన్యాన్ని తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, ఏటుకూరి రామారావు, పగిడికత్తుల నాగేశ్వరరావు, కట్టెకోల వెంకన్న, మారుతి కొండలరావు, దేగల వెంకటేశ్వరరావు, దండా సూర్యనారాయణ, పెద్దిరాజు నరసయ్య, బొడ్డు మధు, కె.వి చారి, పాపినేని వెంకటేశ్వర్లు, సామ మల్లికార్జునరావు, కాల్వకోటేశ్వరరావు, వెంకటనరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## పనులు నాణ్యతతో చేయాలి -ఏడి రంగస్వామి



అనంతపురం టౌన్ మార్చి 27 (విజన్ ఆంధ్ర): తమ పరిధిలో సెంట్రల్ స్కీం కింద జరుగుతున్న విద్యుత్తు లైనుల పనులు నాణ్యత చేయాలని విద్యుత్ శాఖ కన్స్ట్రక్షన్స్ ఏడి రంగస్వామి కాంట్రాక్టర్లకు సూచించారు. ఈ సందర్భంగా ఏడి రంగస్వామి మాట్లాడుతూ కుడిమి నుంచి కోడేరు వరకు దాదాపు 12 కిలోమీటర్ల పైచిలుకు రహదారి గుండా లైనింగ్ పనులు జరుగుతున్నాయని ఈ పనులకు సెంట్రల్ స్కీం కింద దాదాపు కోటి రూపాయలు నిధులతో వర్కులు జరుగుతున్నాయని ఆయన విలేకరులకు తెలిపారు. ప్రధానంగా ఈ పనులు జరగడానికి ముఖ్య ఉద్దేశం వేసవి కాలంలో విద్యుత్తుకు అంతరాయం ఏర్పడకుండా నాణ్యమైన విద్యుత్తును అందించే దిశలో భాగంగానే ఈ పనులకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని అన్నారు. అయితే గుత్తేదారులు (శ్రీ షిరిడి సాయి కన్స్ట్రక్షన్స్) నిబంధనలకు లోబడి పనులు చేయాలని లేని పక్షంలో కాంట్రాక్టర్లకు చెల్లించే బిల్లులను నిలుపుదల చేస్తామని ఏడి రంగస్వామి స్పష్టం చేశారు.

# మట్కా నిర్వహిస్తే చర్యలు

## -సీఐ రాజేంద్రనాథ్ యాదవ్



అనంతపురం టౌన్,మార్చి 27 (విజన్ ఆంధ్ర): మట్కా మహమ్మారిపై ఉక్కు పాదం మోపి కఠిన చర్యలు తీసుకుంటామని అనంతపురం నగర ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజేంద్రనాథ్ యాదవ్ అన్నారు. నిన్నటి రోజున"విజన్ ఆంధ్ర" దినపత్రికలో 'మాకు ఇచ్చుకో మట్కా రాసుకో ' అనే శీర్షిక ప్రచురించిన సంగతి పాఠకులకు విధితమే. ఈ కథనంపై స్పందించిన సీఐ రాజేంద్ర నాథ్ యాదవ్ సీరియస్ గా పరిగణించి మట్కా బీటర్లను స్టేషన్ కు పిలిపించి తీవ్రస్థాయిలో మందలించినట్లు సమాచారం. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ మట్కా,పేకాట తదితర అసాంఘిక కార్యకాలపాలకు పాల్పడితే కఠినంగా వ్యవహరించి జిల్లా బహిష్కరణకు సైతం వెనకాడ బోమని స్పష్టం చేశారు. మరోసారి మట్కా రాస్తున్నట్లు తమ దృష్టికి వస్తే ఎంతవరకు సహించేది లేదని సీఐ మట్కా నిర్వాహకులను హెచ్చరించారు.

## ఇఫ్తార్ లో కార్పొరేటర్ సుజాత నాయక్..

ఎల్బీనగర్ విజన్ ఆంధ్ర మార్చ్ 27 : గురువారం సాయంత్రం హస్తినాపురం డివిజన్ పరిధిలోని భూపేష్ గుప్తా నగర్ లో ప్రభుత్వ నిధులతో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో కార్పొరేటర్ సుజాత నాయక్ పాల్గొన్నారు . ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ మతసామరస్యంతో తమ మతాన్ని గౌరవిస్తూ ఇతర మతాల పట్ల ప్రేమతో మెలగాలని కోరారు. ఈ కార్యక్రమంలో హస్తినాపురం డివిజన్ సీనియర్ నాయకులు గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి,షాకీర్, మమత మల్లేష్ గౌడ్, కార్తీక్,సాయినాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు..



# ఎస్సీ రైతులకు శిక్షణ, వ్యవసాయ సామగ్రి పంపిణీ

**- ప్రకృతి, సేంద్రియ వ్యవసాయంకు ప్రోత్సాహం**

**- జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శివప్రసాద్**

జహీరాబాద్ మార్చి 27 (విజన్ఆంధ్ర) : వ్యవసాయంను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని సంగారెడ్డి జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శివప్రసాద్ తెలిపారు. గురువారం సంగారెడ్డి జిల్లాలను జహీరాబాద్ కృషి విజ్ఞాన్ కేంద్రం, డెక్కన్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో రైతులకు చిరుధాన్యాల సాగుపై అవగాహన కల్పించారు. రైతులకు శిక్షణ, వ్యవసాయ సామగ్రి పంపిణీ చేశారు. గ్లోబల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (గ్లోబల్ సీవోఈ), ఐసిఏఆర్- ఐఐఎం ఆర్ ఆధ్వర్యంలో షెడ్యూల్డ్ కులాల ఉపప్రణాళికలో నిర్వహించారు. జిల్లా వ్యవసాయ అధికారి శివ ప్రసాద్ మాట్లాడుతూ... ప్రకృతి వ్యవసాయం, సేంద్రీయ వ్యవసాయ పద్ధతుల ప్రాధాన్యతను వివరించారు. జిల్లా వ్యవసాయ శాఖల మద్దతుతో అధిక దిగుబడి కలిగిన విత్తనాల వినియోగం, శాస్త్రీయ వ్యవసాయ విధానాల అనుసరణ ద్వారా రైతులు మరింత లాభదాయకంగా వ్యవసాయం చేయగలరని సూచించారు. సంగారెడ్డి జిల్లాలో కృషి విజ్ఞాన్ కేంద్రం డిడిఎస్ కేవీకే ద్వారా రైతులకు శాస్త్రీయ అవగాహన కల్పిస్తున్న విధానాన్ని ప్రశంసించారు. ఈ శిక్షణ కార్యక్రమాల ద్వారా రైతులు సేంద్రియ వ్యవసాయ విధానాలను అవలంబించి, నేల ఆరోగ్యాన్ని మెరుగుపరిచి, తెగుళ్ల నియంత్రణతో పాటు వ్యవసాయ ఆదాయాన్ని పెంచుకునే అవకాశాన్ని పొందాలన్నారు. దీని ద్వారా రైతులు తక్కువ పెట్టుబడితో అధిక ఆదాయాన్ని పొందటమే కాకుండా, భవిష్యత్ లో స్వయం సమృద్ధి సాధించేందుకు కృషి చేయాలన్నారు. జహీరాబాద్



ప్రాంతంలో పప్పుధాన్యాలు (కంది, శనగ), నూనె గింజల (కుసుమల) సాగుపై రైతులకు మెరుగైన అవగాహన కల్పించడానికి కేవీకే , డెక్కన్ డెవలప్మెంట్ సొసైటీ (డిడిఎస్) చేస్తున్న కృషిని ప్రశంసించారు. జహీరాబాద్ డివిజన్ అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ భిక్షపతి మాట్లాడుతూ, ఈ పంపిణీ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం రైతులను మెరుగైన సాగు పద్ధతులతో పరిచయం చేయడం, నూతన సాంకేతికతల ద్వారా వ్యవసాయ వ్యవస్థను మరింత స్థిరంగా మార్చడం అని తెలిపారు. కెవికె ద్వారా రైతులకు అవసరమైన శిక్షణ, మార్గదర్శకత, ప్రదర్శన క్షేత్రాల ఏర్పాటు ద్వారా శాస్త్రీయ సాగును ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. ఎస్సీ కార్పొరేషన్ కార్యనిర్వాహక అధికారి రామచారి మాట్లాడుతూ... షెడ్యూల్డ్ కులాల కోసం "రాజీవ్ యువ వికాస్" పథకం ద్వారా స్వయం ఉపాధి అవకాశాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ పథకం కింద గేదెలు (2) లేదా ఇతర వ్యాపారాలను ప్రారంభించేందుకు 90% సబ్సిడీ. 10% బ్యాంకు రుణం అందించబడుతుందని వివరించారు. 70% యంత్రాలకు.. వ్యవసాయ పనిముట్లు, కిరాణా దుకాణాలకు మంజూరు చేస్తామన్నారు. వ్యవసాయ బోర్లు , విద్యుత్ సౌకర్యం, మందు పిచికారీ పరికరాలు (స్ప్రేయర్స్) వంటి వ్యవసాయ పరికరాలు అందుబాటులో ఉంటాయని, ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవడానికి ఏప్రిల్ 5 చివరి తేదీ అన్నారు. డీడీఎస్ కేవీకే ఎస్సీ రైతు ప్రతినిధి మొగులమ్మ మాట్లాడుతూ, గ్రామాల్లో మట్టి పరీక్షలు నిర్వహించబడినట్లు, ఎస్సీ మహిళలకు మేకలు, కోళ్లు, జొన్న, కంది, కుసుమ, నాణ్యమైన కూరగాయల నారు పంపిణీ ద్వారా సమీకృత సుస్థిర వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తున్నట్లు వివరించారు. ఈ సహాయంతో రైతులు తమ ఆదాయాన్ని పెంచుకుంటూ, ఇతర మహిళా రైతులకు ఆదర్శంగా నిలుస్తున్నారని తెలిపారు. డీడీఎస్- కేవీకే సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ వర ప్రసాద్ మాట్లాడుతూ... గత సంవత్సరం కాలంలో ఎస్సి ఎస్పి పథకం ద్వారా కెవికె ప్రవేశపెట్టిన నూతన సాంకేతికతలు, నాణ్యమైన నారు పంపిణీ, అలాగే పశుసంవర్ధక శాఖ, గృహవిజ్ఞాన శాఖ, సస్యరక్షణ విభాగాల ద్వారా నిర్వహించిన శిక్షణా కార్యక్రమాల ద్వారా ఎస్సీ రైతులకు గణనీయమైన ప్రయోజనం కలిగిందని వివరించారు. ఎస్సీ కార్పొరేషన్ తో కలిసి రైతులకు మరింత సహాయం అందించడానికి కృషి చేస్తామన్నారు. అర్హులైన రైతులకు స్ప్రేయర్లు, టార్పాలిన్లు, హర్మాటిక్ సంచులు, వేప పిండి, వేపనూనె, పంచగవ్య, దశపర్ణి కషాయం, కిచెన్ గార్డెన్ కిట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిడిఎస్-కెవికె శాస్త్రవేత్తలు శైలజా, రమేష్, డాక్టర్ స్నేహలత, హేమలత, డాక్టర్ సాయి ప్రియాంక, డాక్టర్ కైలాష్, ఇతర వ్యవసాయ అధికారులు, రైతు ప్రతినిధులు పాల్గొన్నారు. రైతులకు వ్యవసాయ అనుకూల పథకాలపై అవగాహన కల్పిస్తూ, సేంద్రియ సాగులో మరింత ప్రోత్సాహం అందించనున్నట్లు అధికారులు తెలిపారు.

## పోగొట్టుకున్న ఫోను సి ఈ ఐ ఆర్ ద్వారా కనుగొని బాధితునికి అప్పజెప్పిన ఎస్సై ఎస్ సందీప్ కుమార్




రేగొండ మార్చి 27 (విజన్ ఆంధ్ర) గత రెండు నెలల క్రితం నరసయ్య రేపాక గ్రామం నుండి పరకాలకు వ్యక్తిగత పనుల నిమిత్తం వెళ్లి తిరిగి ఇంటికి వస్తుండగా మార్గమధ్యలో సుమారు 18000 విలువ గల మొబైల్ ఫోన్ పోయిందని అని రేగొండ ఎస్సై %చీ% సందీప్ కుమార్ గారికి దరఖాస్తు ఇవ్వగా, అట్టి దరఖాస్తులు స్వీకరించి %ఎవఅతీ% పోర్టల్ నందు నమోద్ చేసి ceir పరిజ్ఞానం ఉపయోగించుకొని పోయిన మొబైల్ ఫోన్ తిరిగి దొరక బట్టి గురువారం బాధితునికి అప్పగించిన రేగొండ పోలీస్ స్టేషన్ ఎస్ఐ ఎస్ సందీప్ కుమార్ తెలిపారు

## బిజ్జ చిన్న లక్ష్మయ్య పార్థివ దేహానికి పూల మాల వేసి నివాళి అర్పించిన మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి

కొల్లాపూర్ మార్చి 27 : (విజన్ ఆంధ్ర) స్థానిక కొల్లాపూర్ పట్టణ కేంద్రానికి చెందిన బీఆర్ ఎస్ పార్టీ నాయకులు బిజ్జ వేణు గారి తండ్రి బిజ్జ చిన్న లక్ష్మయ్య బుధవారం సాయంత్రం ప్రమాదవశాత్తు తుది శ్వాసను విడిచారు. కొల్లాపూర్ బిఆర్ఎస్ పార్టీ నాయకుల ద్వారా ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి గురువారం ఉదయం వారి స్వగృహంలో బిజ్జ చిన్న లక్ష్మయ్య గారి పార్థివ దేహానికి పూల మాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అలాగే ఆ కుటుంబానికి అండగా ఉంటామని భరోసానిచ్చారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి తో పాటు మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఉన్నారు.



## రేగొండ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు..




రేగొండ,మార్చి 27(విజన్ ఆంధ్ర) వేసవి కాలం దృష్ట్యా ప్రయాణికుల దాహార్తిని తీర్చేందుకు భూపాలపల్లి జిల్లా రేగొండ మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు.స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద గల బస్టాండ్ నుంచి భూపాలపల్లి కాళేశ్వరం, గణపురం అబ్బాపూర్ ములుగు తదితర మండలాలకు ప్రయాణికులు కుటుంబీకులు వెళ్లేందుకు నిత్య వందలాదిగా రద్దీ నెలకొని ఉన్న నేపథ్యంలో అధికారుల ఆదేశం మేరకు ఆయా గ్రామాలలో గ్రామపంచాయతీ సిబ్బంది చేత చలివేంద్రాలను ప్రారంభిస్తున్నారు. వేసవికాలం సమీపిస్తున్న సందర్భంగా మండల కేంద్రంలో కార్యదర్శి తుల్జారాణి సూచన మేరకు కారోబార్ ముస్కె రమేష్ గురువారం ఉదయం స్థానిక గ్రామపంచాయతీ సిబ్బందితో కలిసి కొత్త రంజాన్లను తెప్పించి మంచినీరు పోసి ప్రయాణికులకు మంచినీరు అందించే కార్యక్రమాన్ని చేపట్టామని,చలివేంద్రం జూన్ వరకు ప్రయాణికులకు మంచినీళ్లు సరఫరా అందిస్తూ కొనసాగుతుందని కరోబార్ రమేష్ పేర్కొన్నారు.

# కోటి రూపాయలకు టోకరా వేసిన బి జే పీ మహిళ నాయకురాలు

**పోలీసులతోపాటు అర్బన్ ఎమ్మెల్యే, బీజేపీ జిల్లా అధ్యక్షుడికి బాధితుల ఫిర్యాదు.**

**బిజెపి జిల్లా అధ్యక్షులు దినేష్ కులచారికి బాధితులు వినతిపత్రం**

నిజామాబాద్ మార్చ్ 27 ( విజన్ ఆంధ్ర ) నిజామాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన ఓ మహిళ బీ జే పీ నాయకురాలు కోటి రూపాయలకు టోకరా వేసిన సంఘటన వెలుగులోకి వచ్చింది. తన సమీప బంధువుల వద్ద వడ్డీ ఆశ చూపి కోటి రూపాయలకు టోకరా వేయడంతో బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. సంబంధిత పోలీసులు ఫిర్యాదు పై స్పందించకపోవడంతో బిజెపి నాయకురాలిపై అర్బన్ ఎమ్మెల్యే ధనపాల్ సూర్యనారాయణ గుప్త తో పాటు బిజెపి జిల్లా అధ్యక్షుడు దినేష్ కులచారికి గురువారం ఫిర్యాదు చేశారు. నగరంలోని పూసాల గల్లీకి చెందిన బిజెపి మహిళా నాయకురాలు తన బంధువుల దగ్గర అధిక వడ్డీలు చెల్లిస్తానని ఆశ కల్పించి తీసుకున్న డబ్బులు ఇవ్వకుండా ఇబ్బందుల గురి చేయడంతో బాధితులు నగరంలోని వన్ టౌన్,రెండవ టెన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. పోలీసులు స్పందించకపోవడంతో నిజామాబాద్ ఏసిపి రాజా వెంకటరెడ్డికి ఫిర్యాదు చేసి తమ గోడును వెల్లబోసుకున్నారు. అక్కడ కూడా న్యాయం జరగడంతో సదరు మహిళ



నాయకురాలిపై అర్బన్ ఎమ్మెల్యే, బిజెపి జిల్లా అధ్యక్షుడు కి ఫిర్యాదు చేసి తమకు న్యాయం చేయాలని వేడుకున్నారు. పార్టీ పేరు చెప్పి తమని బెదిరింపులకు పాల్పడుతుందని సదరు మహిళపై పార్టీ పరంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం బిజెపి జిల్లా అధ్యక్షుడు దినేష్ కుల చారి కి బాధితులు వినతి పత్రం అందజేశారు.



# ఎమ్మెల్యే వంశీకృష్ణ ఆరోగ్యం పట్ల పెద్దమ్మ తల్లి ఆశీస్సులు ఉండాలని ప్రత్యేక పూజలు

అచ్చంపేట మార్చి 27 (విజన్ ఆంధ్ర) :అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ఆరోగ్యం మెరుగుపడాలని ప్రజల మధ్యకు రావాలని ఆశిస్తూ గురువారం బల్మూర్ లో కాంగ్రెస్ పార్టీ నాయకులు మహిళలు పెద్ద సంఖ్యలో పెద్దమ్మ తల్లి గుడి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు పెద్దమ్మతల్లికి, 101 కొబ్బరికాయలు కొట్టి స్వామి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరారు ప్రస్తుతం ఎమ్మెల్యే వంశీకృష్ణ ఆరోగ్యం మెరుగైన సందర్భంగా త్వరలో అచ్చంపేట నియోజకవర్గం లోని ప్రజా సేవలో కి రావాలని పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు పెద్దమ్మ తల్లికి మొక్కుకున్నారు అనునిత్యం ప్రజా సేవలో ఉండేటటువంటి మా నాయకుడు తొందరలో ప్రజల్లోకి రావాలని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కిసాన్ సెల్ అధ్యక్షులు ఖదీర్ ఒలిగే వెంకటయ్య పెద్దమ్మ తల్లి ఆలయ కమిటీ అధ్యక్షులు సురేష్ మల్లయ్య శీలం బుచ్చయ్య సంఘ సభ్యులు యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

# మత సంప్రదాయాలను గౌరవిస్తూ పండుగలను జరుపుకోవాలి

## జిల్లా శాంతి కమిటీ సమావేశంలో జేసీ అదితి సింగ్

కడప, మార్చి 26 : (విజన్ ఆంధ్ర) మత సంప్రదాయాలను గౌరవిస్తూ. శాంతియుత, ఆహ్లాదకర వాతావరణంలో. భక్తి భావంతో రంజాన్, ఉగాది, శ్రీరామనవమి పండుగలను నిర్వహించుకునేలా.జిల్లా శాంతి కమిటీ సభ్యులు సమన్వయ సహకారాలు అందించాలని జేసీ అదితి సింగ్ తెలిపారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాలో రంజాన్, ఉగాది, శ్రీరామనవమి పండుగల నిర్వహణపై జేసీ అదితి సింగ్ అధ్యక్షతన బుధవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాల్ లో శాంతి కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా రెవెన్యూ అధికారి విశ్వేశ్వర నాయుడు, కడప మున్సిపల్ కమీషనర్ మనోజ్ రెడ్డి, కడప, పులివెందుల ఆర్డీవోలు జాన్ ఇర్విన్, చిన్నయ్య హాజరయ్యారు.ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ. శాంతియుత ఆనంద వాతావరణంలో, ఒకరి మతాచారాలను మరొకరు గౌరవించుకుంటూ భక్తి శ్రద్ధలతో రంజాన్, ఉగాది, శ్రీరామ నవమి వేడుకలను నిర్వహించుకోవాలని. శాంతి కమిటీ సంఘం సభ్యులను ఆదేశించారు. అందు కోసం. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి పండుగ ఏర్పాట్లు, ఉత్సవాలు సజావుగా జరిగేలా ఏర్పాట్లను చేయాలని అధికారులను ఆదేశించారు. మత సామరస్యానికి ప్రతీకగా అన్ని మతాల ప్రజల సహకారంతో.మజీద్ లు, ఈద్గాలు, దేవాలయాల వద్ద ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా ప్రార్థనలు, పూజలు జరిగేలా చూడాలన్నారు. పండుగ వేడుకల సమయంలో ఆలయాలు, మజీద్ ల అన్ని రకాల భద్రతా ఏర్పాట్లను చేపట్టాలని సంబంధిత అధికారులను జేసీ ఆదేశించారు. ఎక్కడైనా ఏవైనా సమస్యలు ఎదురైతే.. వెంటనే అధికారులకు, పోలీసు సిబ్బందికి,సమాచారమివ్వలన్నారు. అనవసరమైన విషయాలను అత్యుత్సాహంతో సోషల్ మీడియాలలో పోస్టు చేయడం వంటి చర్యలను



అరికట్టేలా శాంతి కమిటీ సభ్యులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ విషయంలో పోలీసు శాఖ అప్రమత్తంగా వుండాలన్నారు. పోలీస్ శాఖ ఇచ్చే సూచనలను తప్పక పాటించాలన్నారు. రంజాన్, ఉగాది, శ్రీరామనవమి పండుగ వేడుకలను ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భక్తి భావంతో జరుపుకునేందుకు అందరూ సమన్వయంతో ముందుకు సాగాలన్నారు. అన్ని వర్గాల ప్రజలకు, శాంతిభద్రతలకు, మతసామరస్యానికి ఇబ్బంది కలగకుండా ప్రార్థనలు, పూజలు నిర్వహించాలన్నారు. ప్రభుత్వం ఇచ్చిన నియమ నిబంధనలను శాంతి కమిటీ సభ్యులు ఖచ్చితంగా పాటించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. పండుగ దినాల్లో నిరంతర నీటి సరఫరా, విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు చేపట్టాలని సంబంధిత స?ల అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా శాంతి భద్రతల ఏర్పాట్లపై. పలువురు శాంతి కమిటీ సంబుల అభిప్రాయాలను జేసీ స్వీకరించారు.సమావేశంలో శాంతి కమిటీ సభ్యులు, పోలీసు శాఖ, వివిధ శాఖల అధికారులు, మైనారిటీ దేవాదాయ శాఖ అధికారులు, పలువురు ఆలయ అర్చకులు, మౌజమ్ లు తదితరులు పాల్గొన్నారు.

# నగరంలో జై బాపు జై భీం జై సంవిధాన్ సన్నాహక సమావేశం

నిజామాబాద్ మార్చ్ 27, ( విజన్ ఆంధ్ర ) : నగరంలోని 47,48,49 డివిజన్ల కోఆర్డినేటర్ బొబ్బిలి రామకృష్ణ ఆధ్వర్యంలో జాతీయ కాంగ్రెస్ ఆదేశానుసారం రాష్ట్ర కాంగ్రెస్ చేపడుతున్న జై బాపు జై భీం జై సంవిధాన్ సన్నాహక సమావేశం నిర్వహించారు. గురువారం గంగపుత్ర సంఘము నాగేంద్ర మందిరం వద్ద నిర్వహించిన కార్యక్రమానికి తాహెర్ బిన్ హందాన్ ముఖ్యఅతిధిగా విచ్చేసి కార్యక్రమ సరళి గురించి వివరించారు. ఈ కార్యక్రమానికి డీసీసీ జనరల్ సెక్రెటరీ బింగి మధు, ఎస్సీ సెల్ నగర అధ్యక్షుడు వినయ్, మాజీ జెండా గుడి చైర్మన్ నాని,కరాటే రమేష్,రాజు ,పరమేశ్వర్,ఆకుల వెంకటేష్, ఆమ రాజు,ఆకుల మహేందర్,అరుణ్, శంకర్ ,బోటి వినోద్,సాయి కిరణ్,సయ్యాజీ,అమీర్,ఇమ్రాన్,ముదస్సిర్, సుదర్శన్,విక్కీ, మహేష్,ఓం ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



# అక్కడ కూల్చారు? ఇక్కడ వదిలేశారు?

...మొదటి పేజీ తరువాయి...

కొల్లాపూర్ మార్చి 27 : (విజన్ ఆంధ్ర) : ప్రభుత్వ స్థలాలను కాపాడాల్సిన సమాజంలో ఉన్న వ్యక్తులే ప్రభుత్వ స్థలాలను కబ్జాలు చేసుకొని ఆ స్థలాల్లో వ్యాపారాలకు సంబంధించిన సెటర్లను షాపులను నిర్మాణం చేసుకుంటున్నారు. అలాగే కొందరు ఆ స్థలాలను కొందరి అధికారులతో చేతులు కలిపి సామాన్య పేద ప్రజలకు విక్రయిస్తున్నారు. అలాంటి ప్రభుత్వ స్థలాలను కొనుగోలు చేసిన పేద మధ్యతరగతి కుటుంబాల వ్యక్తులు ఇది ప్రభుత్వ స్థలం అని అధికారులు వచ్చి నోటీసులు ఇచ్చి పడగొట్టే వరకు తెలుసుకోలేకపోతున్నారు. తర్వాత మోసపోయామని తెలుసుకుంటున్నారు. ఇలా కొల్లాపూర్ నియోజక వర్గంలో ఉన్న చిన్నంబావి మండలంలో వారం రోజుల క్రితం సర్వేనెంబర్ 195 లో ప్రభుత్వ స్థలాన్ని కొందరు వ్యక్తులు గూడెం గ్రామానికి చెందిన యాదవ కులస్తులకు విక్రయించారు. ఇటీవల జిల్లా కలెక్టర్, పంచాయతీ రాజ్ డిపిఓ ల ఆదేశాల మేరకు ప్రభుత్వ స్థలంలో అక్రమ కట్టడాలు కట్టారని వాటిని అధికారులు కూల్చి వేశారు. ఆ ప్రభుత్వ స్థలాన్ని స్వాధీనం చేసుకుంటున్నారు. అయితే చిన్నంబావి నడిబొడ్డున ఉన్న తాసిల్దార్ కార్యాలయం పక్కనే ఉన్న సర్వేనెంబర్ 163 లో 11 ఎకరాల 26 గుంటల భూమి కలదు ఆ భూమిలో డి 4 మైనర్ ప్రభుత్వ ఇరిగేషన్ కాల్వ ఉంది. గత కొన్ని సంవత్సరాల క్రితం మారం సతీష్ శెట్టి అనే వ్యక్తి ఆయనతోపాటు మరికొందరు వ్యక్తులు ప్రభుత్వ ఇరిగేషన్ కాల్వ స్థలాన్ని కబ్జా చేసుకుని కాల్వ పై అక్రమ కట్టడాలు గా కట్టుకున్న షట్టర్లను, షాపులను ఇతరులకు రెంటులకు ఇచ్చారు, అవి అక్రమ కట్టడాలని రెండు సంవత్సరాల క్రితం జిల్లా ఇరిగేషన్ ఆఫీస్ నుండి దాదాపు 19 మంది వ్యక్తులకు అధికారులు నోటీసులు ఇచ్చారు. అయినా ఆగకుండా రోజురోజుకు ప్రభుత్వ స్థలాల్లో





భూ కబ్జాలు జరుగుతున్నాయని , ప్రభుత్వ స్థలాల్లో అక్రమంగా నిర్మించుకున్న వాటిని వెంటనే తొలగించాలని స్థానికులు ఆరోపిస్తున్నారు. చిన్నంబావి నడిబొడ్డున ప్రభుత్వ స్థలంలో అక్రమ కట్టడాలు కట్టుకున్న వాళ్లపై చట్ట పరంగా చర్యలు తీసుకొని వాటిని కూల్చివేయాలని స్థానికులు అధికారులను కోరుతున్నారు. ప్రభుత్వ కార్యాలయాలను నడిబొడ్డున నిర్మించుకోవడానికి ప్రభుత్వ స్థలాలు లేక గ్రామ శివారులో నిర్మించారు , అలాగే ప్రైవేట్ వ్యక్తుల బిల్డింగ్ లో రెంటుకు తీసుకొని మరొక కార్యాలయం నడిపిస్తున్నారు అని స్థానికులు అంటున్నారు. ఈ అక్రమ కట్టడాలు కట్టకుండా ప్రభుత్వ స్థలం ఉంటే ఆ ప్రభుత్వ స్థలాల్లో ప్రభుత్వ కార్యాలయాలు నిర్మాణం చేసుకోవచ్చని స్థానికులు తెలిపారు.

ఈ విషయంపై కాల్వ పై నిర్మాణం చేసుకున్న మారం సతీష్ శెట్టి వివరణ కోరగా

2011 సంవత్సరంలో సర్వేనెంబర్ 163 లో ఉన్న కొంత భూమిని కొందరు వ్యక్తులతో కొనుగోలు చేశానని, ఆరోజు ఇరిగేషన్ అధికారులు తనతో షటర్లు నిర్మించుకోవచ్చు అని చెప్పారని, వాళ్ల సమక్షంలోనే సెట్టర్లు నిర్మాణం చేసుకున్నానని, నా సెటర్లు ప్రభుత్వ స్థలంపై ఉంటే కొంచెం వెనక్కి జరిగి నాస్థలంలో నిర్మాణం చేసుకుంటానని , అలాగే నాకు ఇరిగేషన్ అధికారులు ఎలాంటి నోటీసులు ఎవ్వరు ఇవ్వలేదని ఆయన అన్నారు.

ఈ విషయంపై ఇరిగేషన్ డి ఈ శ్రీనివాస్ వివరణ కోరగా

గత కొన్ని సంవత్సరాల క్రితం చిన్నంబావి తాసిల్దార్ కార్యాలయం పక్కన ఉన్న ఇరిగేషన్ కాల్వ పై అక్రమ నిర్మాణాలు చేసుకొని సెటర్లు షాపులు కట్టుకున్నారని సమాచారం ఆఫీసుకు రావడంతో ఆ ప్రదేశానికి వెళ్లి పరిశీలించి , డి 4 కాల్వ పై అక్రమ నిర్మాణాలు కట్టుకున్న దాదాపు 19 మంది వ్యక్తులకు రెండు సంవత్సరాల క్రితం నోటీసులు ఇచ్చామని, మళ్లీ ఒకటి, రెండు ,నోటీసులు ఇచ్చి చట్ట ప్రకారంగా వాటిని మా ఇరిగేషన్ కాల్వపై ఉన్నట్లు తేలితే తొలగిస్తామని ఆయన అన్నారు. అలాగే ప్రభుత్వ స్థలాల్లో , ప్రభుత్వ ఇరిగేషన్ కాలువలపై ఎవరు అక్రమ కట్టడాలు కట్టుకోవద్దని ఆయన మండల ప్రజలకు హెచ్చరికలు జారీ చేశారు.

# మహిళా జర్నలిస్టుల అభివృద్ధికి కృషి చేస్తాము

**- ఢిల్లిబాబు రెడ్డి, ఏపి మీడియా ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి**

**జర్నలిస్టులకు ఎల్లప్పుడు అందుబాటులో వుంటాను - కంచర్ల అచ్యుతరావు**

**మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తే అభివృద్ధి మరింత పెరుగుతుంది - సువశ్రీ బాగ్చి**

విశాఖపట్టణం : మహిళా జర్నలిస్టుల అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తామని ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ వ్యవస్థాపక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.ఢిల్లిబాబు రెడ్డి అన్నారు.

ముఖ్య అతిథిగా విచ్చేసిన ఉపకార్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత, ప్రముఖ సినీ నిర్మాత, ఏపి ఫిల్మ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ కంచర్ల అచ్యుతరావు మాట్లాడుతూ ప్రతి ఒక్క విలేఖరికి ఆర్థిక భద్రత వుండాలి, అదేవిధంగా ఆరోగ్య భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. విలేఖర్లకు పూర్తి స్థాయిలో తాను తోడ్పాటు అందించేందుకు కృషి చేస్తానన్నారు.

ఉగాది సంబరాలకు గౌరవ అతిథిగా విచ్చేసిన విశాఖపట్టణం నగర పోలీస్ కమిషనర్ శంకబ్రత బాగ్చి సతీమణి సువశ్రీ బాగ్చి మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తుండడం శుభపరిణామమని, సమాజంలో ఎదురయ్యే అన్ని సమస్యలని మహిళలు అర్థం చేసుకొని ధైర్యంగ వెల్లగల్గితే విజయాలు సాదించడం సాధ్యమన్నారు. సమాజంలో పని చేస్తున్న ప్రతి ఒక్క జర్నలిస్ట్ సైనికులతో సమానమని, మీ అందరికి నా హృదయ పూర్వక నమస్కారములు, ఉగాది సంబరాలకు తనని ఆహ్వానించినందుకు ధన్యవాదములు తెలియజేసారు.

విశాఖపట్టణంలో బుధవారం ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ విశాఖపట్టణం జిల్లా కమిటి ఆధ్వర్యంలో ఉగాది సంబరాలుపై జరిగిన కార్యక్రమంలో సభాధ్యక్షులుగా ఏపి మీడియా ఫెడరేషన్ వ్యవస్థాపక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఢిల్లిబాబు రెడ్డి, గౌరవ అతిథిగా విశాఖపట్టణం




నగర పోలీస్ కమిషనర్ శంకబ్రత బాగ్చి గారి సతీమణి సువశ్రీ బాగ్చి పాల్గొనగా, విశిష్ట అతిథఅతిథులుగా ఎన్.హెచ్ ఫంక్షన్ హాల్ అధినేత రవి, జాతీయ క్రీడాకారిడు, ఇండియా టీమ్ కోచ్ డాక్టర్ రాజారావు విచ్చేసి ఉగాది సంబరాలను ప్రారంబించడం జరిగింది.

ఈ సందర్భంగా ఢిల్లిబాబు రెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి నిరంతరం ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ కార్యక్రమాలను చేపట్టడం జరుగుతున్నదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అక్రిడిటేషన్ల మంజూరుకు కృషి చేస్తున్నామని, అర్హులైన ప్రతి ఒక్క జర్నలిస్టుకు ఇళ్ళ స్థలలా మంజూరుకు ప్రత్యేక పోరుబాటు సాగిస్తున్నదని, అదేవిధంగా హెల్త్ కార్డుల మంజురుకు ప్రత్యేక ప్రణాళిక ముందుకు సాగుతున్నదన్నారు. ఇక మహిళా జర్నలిస్టుల అభివృద్ధికి, అదేవిధంగా వారికి అండగా ఏపి మీడియా ఫెడరేషన్ నిరంతరం తోడ్పాటు అందిస్తూనే వుందన్నారు.

సీనియర్ జర్నలిస్ట్ కల్లుపల్లి సురేంధర్ రెడ్డి మాట్లాడుతూ లెటర్ ప్యాడ్లకు, విజిటింగ్ కార్డులకు పరిమితం కాకుండ నిరంతరం జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న యూనియన్ గా ఏపి మీడియా ఫెడరేషన్ గుర్తింపు పొందడం గొప్ప విషయమన్నారు.

ఏపి మీడియా ఫెడరేషన్ విశాఖ యూనియన్లో వున్న ప్రతి ఒక్క మహిళా, పురుష జర్నలిస్టులకు అతిథుల చేతుల మీదుగా నూతన వస్త్రాలు, స్వీట్లు, బుక్స్, పూజా సామాగ్రీ అందించి సంబరాలు జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపి మీడియ ఫెడరేషన్ విశాఖపట్టణం జిల్లా కమిటి అధ్యక్షులు కేశానపల్లి కిరణ్ కుమార్, రాష్ట్ర కమిటి కార్యదర్శి లత, నాయకులు చక్రవర్తి, తిలక్, సాయి ప్రసాద్, అనుపమ యాదవ్, షరా జ్యోతి, ఉమా మహేశ్వరీ తదితరులు కార్యక్రమాన్ని సమన్వయం చేయడం జరిగింది.

# ఇళ్లలో చోరీలకు పాల్పడుతున్న పాత నేరస్థుడు అరెస్టు

...మొదటి పేజీ తరువాయి...

నాగమ్మ అనే మహిళను వివాహం చేసుకున్నాడు. ఒక బిడ్డకు జన్మనిచ్చాడు. 2017లో కెపిహెచ్బి రమ్య గ్రౌండ్స్ సమీపంలో నౌషిన్ సోఫా, బెడ్ వర్క్ దుకాణాన్ని స్థాపించాడు. అనంతరం శోభారాణి అనే మహిళను రెండో వివాహం చేసుకున్నాడు. అప్పటికే ఆమెకు వివాహం జరిగి ఇద్దరు పిల్లలు ఉన్నారు. దీని కారణంగా కుటుంబ సభ్యుల మధ్య కొన్ని కుటుంబ వివాదాలు తలెత్తాయి. దీంతో వ్యాపారంలో భారీ నష్టం వచ్చింది. కుటుంబ పోషణ భారం అయింది. దీంతో మళ్లీ దొంగతనాలు చేసి సులభంగా డబ్బులు సంపాదించాలని నిశ్చయించుకున్నాడు. కాగా రెండవ భార్య అయిన శోభారాణి స్నేహితురాలు నిరీష అనే మహిళ ఇద్దరూ ఈవెంట్ ఆర్గనైజర్ గా పని చేశారు. నిరీష అనే మహిళ వద్ద అధిక బంగార వస్తువులు ఉన్నాయని శోభారాణి చెప్పుంటే విన్న మహమ్మద్ నాజర్ ఆ వస్తువులను దొంగలించాలని నిర్ణయించుకున్నాడు. నిరీష అనే మహిళ ఈవెంట్ కోసం వేరే ఊరు వెళ్లిందని తెలుసుకున్న మహమ్మద్ నాజర్ ఈనెల 22, 23 తేదీలలో మధ్య రాత్రి సమయంలో ఆమె ఇంటి వద్దకు వెళ్లి ప్రధాన ద్వారమును స్క్రూ డ్రైవర్ల ద్వారా తొలగించి అలమరలో ఉన్న 25 తులాల బంగారం, 15 వెండి ఆభరణాలు దొంగిలించి పారిపోయాడు. దీంతో ఇంటికి వచ్చిన నిరీష ఇంటి వద్ద తలుపులు తెరిచి ఉండడం, అలమరలో వస్తువులు చెల్లాచెదురుగా పడి ఉండడం, బంగారం, వెండి, నగదు కనపడకపోవడంతో బాచుపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. ఆమె ఫిర్యాదును సీరియస్ గా తీసుకున్న బాచుపల్లి పోలీసులు బాలానగర్ డిసిపి సురేష్ కుమార్ మార్గదర్శకత్వంలో కూకట్పల్లి ఏసిపి శ్రీనివాస్ పర్యవేక్షణలో బాచుపల్లి సీఐ ఉపేందర్ రావు, డిఐ యాదయ్య , క్రైమ్ సిబ్బంది రకరకాల సాంకేతిక ఆధారాలను పరిశీలించి నిందితుడిని ఈనెల26.3.2025 బుధవారం అదుపులోకి తీసుకున్నామని తెలిపారు. అతని వద్ద నుండి 25 తులాలు బంగారం, 15 వెండి వస్తువులు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. వాటి విలువ సుమారు 20 లక్షల వరకు ఉంటుందని అన్నారు. ఈ కేసును చేదించిన పోలీస్ అధికారులకు బాలానగర్ జోన్ డిసిపి అభినందనలు తెలియజేశారు. అనంతరం వారికి రివార్డులు అందజేస్తామని పేర్కొన్నారు.

# ఎంపీ రవిచంద్ర రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ తో భేటీ

వేములవాడ మార్చి 27 (విజన్ ఆంధ్ర) : దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన తెలంగాణలోని సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి పుణ్యక్షేత్రంలో బైపాస్ రోడ్డుకు సమీపాన ప్రతిపాదిత రైలుమార్గంలో భూములు కోల్పోతున్న రైతులకు సముచిత రీతిలో నష్టపరిహారం చెల్లించి న్యాయం చేయాల్సిందిగా రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ను కోరారు. ఎంపీ రవిచంద్ర గురువారం మధ్యాహ్నం మంత్రి అశ్వినీ వైష్ణవ్ ను పార్లమెంటులోని ఆయన ఛాంబర్ లో కలిశారు. శ్రీరాజరాజేశ్వర స్వామి కొలువైన వేములవాడ క్షేత్రం ప్రతినిత్యం వేలాదిమంది భక్తుల రాకపోకలతో దినదినాభివృద్ధి చెందుతుండడంతో పట్టణాభివృద్ధి సంస్థ కూడా ఏర్పాటైందని ఎంపీ రవిచంద్ర మంత్రి వైష్ణవ్ దృష్టికి తెచ్చారు. దైవ దర్శనం కోసం వచ్చే భక్తులు రోజురోజుకు పెరుగుతుండడం, పట్టణం విస్తరిస్తుండడం, మరింత అభివృద్ధి చెందుతున్నందున మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా కొత్తగా రైల్వే లైన్,స్టేషన్, బస్టాండుల నిర్మాణాలను ప్రతిపాదించడం జరిగిందన్నారు. ఇందుకుగానుఏటా మూడు పంటలు పండే విలువైన భూములను 10 ఏండ్ల కిందటే అధికారులు సేకరించారని రైల్వే మంత్రి వైష్ణవ్ కు ఎంపీ రవిచంద్ర వివరించారు.అయితే, ఇప్పటిదాకా అక్కడ ఎటువంటి పనులు మొదలు కాలేదని, పంటలు వేయలేక, విక్రయవిక్రయాలు లేక 300 రైతు కుటుంబాలు ఆర్థికంగా దెబ్బతిని తీవ్ర ఇబ్బందులు పడుతుండడాన్ని ఎంపీ వద్దిరాజు మంత్రి వైష్ణవ్ దృష్టికి తెచ్చారు. భక్తుల వాహనాల పార్కింగ్ కోసం గుడికి సమీపాన ఉన్న చెరువు పక్క భూములను గతంలో ప్రభుత్వం సేకరించి ఎకరాకు 94లక్షల చొప్పున పరిహారంగా చెల్లిందని రైల్వే మంత్రికి సమర్పించిన వినతిపత్రంలో ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వేములవాడను సందర్శించిన సందర్భంలో భూములు కోల్పోయిన వారికి గతంలో కంటే మూడు రెట్లు పెంచి నష్టపరిహారం అందిస్తామన్న హామీ కార్యరూపం దాల్చకపోవడంతో రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని ఎంపీ వద్దిరాజు రైల్వే మంత్రి వైష్ణవ్ కు చెప్పారు.ఈ భూముల ప్రస్తుత మార్కెట్ ధర ఎకరాకు 3 కోట్లు ఉందని, ఆ విధంగా నష్ట పరిహారం అందించి న్యాయం చేయాల్సిందిగా బాధిత రైతుల పక్షాన ఎంపీ వద్దిరాజు రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ ను కోరారు. ఎంపీ రవిచంద్ర సమర్పించిన వినతిపత్రాన్ని మంత్రి వైష్ణవ్ సావధానంగా చదివి రైతులకు న్యాయం జరిగేలా తగు చర్యలు తీసుకుంటానని హామీనిచ్చారు.

# మానవ సేవె మాధవ సేవ

**అన్నపూర్ణ స్వచ్ఛంధ సేవ సంస్థ ఆధ్వర్యంలో 278వ రోజు అన్నదానం**



వేములవాడ మార్చి 27 (విజన్ ఆంధ్ర) దక్షణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి ఆలయ ఆవరణలో నిత్యం నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా 278వ రోజు సందర్భగా శాశ్వత దాతలు నాగుబోతు రవీందర్ జ్యోతి దంపతులు(భాను ఏజెన్సీస్)వారి మరియు సంవత్సర దాతలు తోట లక్ష్మి, పబ్బ విశాల పూర్ణిమ పవన్ దంపతులు, కొండ కనుకయ్య కళావతి దంపతులు, మల్కపురం ప్రశాంత్ మమత దంపతులు, గంగపురం భరద్వాజ్(సూరజ్ టైలర్), కూరగాయల శాన్స్రాయ్ మౌర్య, వాళ్ళ సహకారంతో ఈ రోజు వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ ఆవరణలో మరియు వేములవాడ పట్టణ పరిసర ప్రాంతాలలో ఉన్న అన్నార్తులకు యాచకులకు భక్తులకు అన్నదాన కార్యక్రమం చేయడం జరిగిందని అన్నపూర్ణ స్వచ్ఛంధ సేవ సంస్థ నిర్వాహకులు తోట లహరి అన్నారు, అనంతరం వారు మాట్లాడుతూ ట్రస్ట్ తరుపున నిర్వహిస్తున్న సేవ కార్యక్రమాలకు గానూ మీ వంతు సహయ సహకారాలు అందించాలనుకునేవారు ట్రస్ట నెంబర్ 8919376459,ను సంప్రదించాల్సి%శీ%దిగా కోరారు, ఇట్టి సేవ కార్యక్రమంలో తోట లహరి రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

**కొండపల్లి దేవమ్మ భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన.**

**పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాస్టర్ మధుకుమార్**



అలంపూర్ మార్చి 27(విజన్ ఆంధ్ర) : అయిజ పట్టణం లోని 08 వ వార్డు(భరత్ నగర్) లో (బుడగ జంగాల ) భాస్కర్ తల్లి కొండపల్లి దేవమ్మ మరణించారన్న వార్త తెలుసుకున్న అయిజ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాస్టర్ మధు కుమార్ భరత్ నగర్ లోని వారి నివాసానికి వెళ్లి ఆ మాతృమూర్తి భౌతిక దేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మధు మాస్టర్ మిత్రబృందం, తదితరులు పాల్గొన్నారు.

# బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించిన ఇద్దరికీ జరిమానా

**విధించిన సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ గుండ రామస్వామి**

**బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించిన వారిపై చర్యలు.**

**ఇద్దరికీ చెరో 600 రూపాయల చొప్పున జరిమానా.**

**వివరాలను వెల్లడించిన ఆదిలాబాద్ ఒకటవ పట్టణం సీఐ బి సునీల్ కుమార్.**



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చి 27, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా మరియు పట్టణంలోని బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించిన, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని ఆదిలాబాద్ ఒకటో పట్టణ సీఐ బి సునీల్ కుమార్ తెలిపారు. బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించిన ఇద్దరికీ ఆదిలాబాద్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ గుండ రామస్వామి ఇద్దరు నిందితులకు 600 చొప్పున జరిమానా విధించినట్లు ఆదిలాబాద్ ఒకటో పట్టణ సీఐ బి సునీల్ తెలిపారు. తేదీ 25.03.2025 రోజున పట్టణంలోని రామ్ లీలా మైదానం నందు బండి సత్యనారాయణ, కోరుట్ల. అదేవిధంగా స్థానిక డైట్ కళాశాల మైదానంలో సల్ల రవితేజ , చించేరివాడ. అనే వ్యక్తులు బహిరంగంగా మద్యం సేవించినందుకు ఆదిలాబాద్ ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేయడం జరిగిందని. దీనిని విచారించిన ఆదిలాబాద్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ శుక్రవారం ఇద్దరు నిందితులకు చెరో 600 చొప్పున జరిమానా విధించినట్లు తెలిపారు. పట్టణంలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు చోటు చేసుకోకుండా పకడ్బందీగా పెట్రోలింగ్ వ్యవస్థను అమలుపరుస్తున్నట్లు తెలిపారు. ఎలాంటి అత్యవసర పరిస్థితుల్లోనైనా డయల్ 100 కి సంప్రదించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# రాష్ట్ర ఎస్సి ఎస్టీ కమిషన్ చైర్మన్ శ్రీ బక్కి వెంకటయ్యని మర్యాద పూర్వకంగా కలిసిన గుడిహత్నూర్ ఎమ్మార్పీఎస్ నాయకులు



బోథ్ నియోజక వర్గ ప్రతినిధి, మార్చి 27, (విజన్ ఆంధ్ర) :ఆదిలాబాద్ జిల్లా పర్యటన నిమిత్తం గుడిహత్నూర్ కు విచ్చేసిన రాష్ట్ర ఎస్సి ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ని గురువారం గుడిహత్నూర్ లో ఎమ్మార్పీఎస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందించి స్వాగతించి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా గుడిహత్నూర్ లో మాదిగ సంక్షేమ భవనం మరియు రెండెకరాల స్థలం అలాగే దళితులపై అన్యాయంగా నమోదు చేసిన కేసులను ఎత్తి వేయాలని కోరుతూ గురువారం తెలంగాణ రాష్ట్ర ఎస్సి ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య కి వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు బడుగు గంగయ్య మల్యాల కరుణాకర్ ఉపారపు సత్యరాజ్ గజ్జల రాజు తదితరులు ఉన్నారు....

# ఎస్సీ ఎస్టీ కేసులు, ల్యాండ్ సర్వీస్ కేసులు ఏప్రిల్ మాసం చివరి లోగా పరిష్కరించాలి

**జిల్లా పాలనాధికారి పని తీరు భేష్**

**॥ ఎస్సీ ఎస్టీ కమీషన్ చైర్మెన్ బక్కి వెంకటయ్య**



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చి 27, (విజన్ ఆంధ్ర) : తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగల కమీషన్ ఛైర్మెన్ బక్కి వెంకటయ్య కలెక్టరేట్ కు చేరుకున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, ఐటిడిఎ పీవో ఖుష్బూ గుప్తా, ఉట్నూర్ డి.ఎస్.పి. కాజల్, అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, సబ్ కలెక్టర్ యువరాజ్ , జిల్లా అటవీ అధికారి ప్రశాంత్ బాజీరావ్ పాటిల్, డిఎస్పి ఎల్.జీవన్ రెడ్డి పూలమొక్కలు అందించి స్వాగతం పలికారు. అనంతరం పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు.

ఎస్సీ ఎస్టీ కమీషన్ ఛైర్మెన్ తో పాటు సభ్యులు రేణికుంట్ల ప్రవీణ్, కుస్రం నీల దేవి, కొంకటి లక్ష్మి నారాయణ, రాంబాబు నాయక్, జిల్లా శంకర్ లు పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగల కమీషన్ ఛైర్మెన్ బక్కి వెంకటయ్య, సభ్యులు , ల్యాండ్ సర్వీస్ ఎస్సీ ఎస్టీ ప్రత్యేక నిధి అట్రాసిటీ, ఆర్. ఓ.ఆర్. పై కలెక్టరేట్ సమావేశ మందిరంలో సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లాలో మునుపెన్నడూ లేనివిధంగా వినూత్నమైన రీతిలో అభివృద్ధి పథం లో జిల్లాను ముందుకు తీసుకువెళుతున్న జిల్లా కలెక్టర్ పనితీరును అభినందించారు.

ల్యాండ్ సర్వీస్, అట్రాసిటీస్ పై నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఎస్సీ ఎస్టీలకు ప్రభుత్వం కల్పిస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాల అమలు తీరుపై జిల్లా అధికారులతో సమీక్షించి, ఆయా శాఖలలో ఎస్సీ ఎస్టీ కేసులు వివరాలు, శాఖలలో ఖాళీల వివరాలు, తదితర అధికారులను అడిగి తెలుసుకున్నారు. గుడిహత్నూర్ మండలం జరిగిన సంఘటన చాలా భాదాకరమని,ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని అన్నారు.

ఎస్సీ ఎస్టీలకు అమలుపరుస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను శాఖల వారిగా కమిషన్ ఛైర్మన్ కు పీపీటీ ద్వారా వివరించారు. సమావేశ అనంతరం ఎస్సీ, ఎస్టీ చైర్మన్ బక్కి వెంకటయ్య, సభ్యులు రాంబాబు నాయక్, జిల్లా శంకర్, కే.నీలాదేవి, లక్ష్మీనారాయణ , తదితరులను కలెక్టర్ ఘనంగా సత్కరించారు . అనంతరం తెలంగాణ రాష్ట్ర ఎసి, ఎస్టీ కమిషన్ కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్ లో ఆదిలాబాద్ జిల్లా సహకార సెంట్రల్ బ్యాంకు లిమిటెడ్., ఆదిలాబాద్ ఆర్. ఓ.ఆర్. పై సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య కమిషన్ సభ్యులు ఆర్. ఓ .ఆర్. సమస్యల గురించి దిశానిర్దేశం చేసారు. పలు సమస్యల అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వినోద్ కుమార్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

అట్టి సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ శ్యామల దేవి గ, జిల్లా సహకార అధికారి బి. మోహన్ , జిల్లా ఏడీసీసీ బ్యాంకు లిమిటెడ్ ఆదిలాబాద్ ముఖ్య కార్యనిర్వాహణ అధికారి శ్రీధర్ రెడ్డి , బ్యాంకు డైరెక్టర్లు, బ్యాంకు జిఎం, డీజీఎం, ఏజీఎం, లు మరియు వివిధ సహకార సంఘాల ప్రజా ప్రతినిధులు హాజరు కావడంజరిగింది.

# రంజాన్. మత సామరస్యానికి ప్రతీక

**కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి**

**జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా ఇఫ్తార్ విందు.**

కడప,మార్చి 27: (విజన్ ఆంధ్ర) పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు ఆత్మీయత, మత సామరస్యానికి ప్రతీక అని కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి అన్నారు. గురువారం స్థానిక ఉమేష్ చంద్ర కళ్యాణ మండపంలో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రంజాన్ పవిత్ర మాసాన్ని పురస్కరించుకుని ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి హాజరవ్వగా,డిఆర్ఓ విశ్వేశ్వర నాయుడు. జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి ఇమ్రాన్ షేక్, తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి మాట్లాడుతూ.పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు నియమనిబంధనలతో ఉపవాసదీక్షల్లో పాల్గొంటారని అన్నారు.పవిత్రమైన రంజాన్ మాసంలో ఇఫ్తార్ విందు కార్యక్రమం ఏర్పాటు చేయడం ఎంతో పుణ్య కార్యమని అభినందనీయం అన్నారు. కులమతాలకు అతీతంగా కడప నగరం మత సామరస్యానికి ప్రతీక అని అన్నారు. పవిత్ర దైవారాధనకు, ధార్మిక చింతనకు, దైవభక్తికి క్రమశిక్షణకు, దాతృత్వానికి రంజాన్ మాసం ఆలవాలం అన్నారు. మనిషి సత్ప్రవర్తనలో నడవడానికి.. రంజాన్ ఉపవాసాలు ఉపకరిస్తాయన్నారు. సర్వమతాల సారం ఒక్కటేనని, ఉపవాస దీక్షలు ఆరాధన ప్రార్థనలు మనుషుల్లో ప్రేమ, సోదరభావం, మానవత్వం వంటి సద్గుణాలను పెంపొందించడమే రంజాన్ ఉపవాసాల ముఖ్య ఉద్దేశ్యం అన్నారు.తొలుత రంజాన్ ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లింలకు ఫలహారాలు తినిపించి ఉపవాస దీక్ష విరమించారు.అనంతరం ముస్లిం సోదరులు సామూహిక నమాజ్ ప్రార్థనలు చేశారు.

ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా ప్రెసిడెంట్,పోలిట్ బ్యూరో సభ్యులుశ్రీనివాసులరెడ్డి,టిడిపి రాష్ట్ర సమన్వయ కార్యదర్శులు గోవర్ధన్ రెడ్డి, హరి ప్రసాద్, జిల్లా మైనారిటీ వైస్ ప్రెసిడెంట్ జిలాని భాష, టౌన్ మైనార్టీతో ఖాజా, టిడిపి జిల్లా సీనియర్ నాయకులు అమీర్ బాబు, టౌన్ మైనారిటీ వైస్ ప్రెసిడెంట్ మన్సూర్ అలీ ఖాన్, కార్పొరేటర్లు జప్రూళ్ళ, సూర్యనారాయణ,మత గురువులు, ముస్లిం ప్రముఖులు,మైనారిటీ నాయకులు, టిడిపి నాయకులు అబుల్లా, ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# మతసామరస్యానికి ప్రతీకగా ఇఫ్తార్ విందు...

**నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య**

నిజామాబాద్,మార్చి 27: (విజన్ ఆంధ్ర) ముస్లిం సోదరులు పవిత్ర రంజాన్ మాసాన్ని పవిత్రంగా పండుగను జరుపుకుంటూ,మతసామరస్యానికి ప్రతీకగా నిలిచే ఇఫ్తార్ విందును జరు పుకుంటారని నిజామాబాద్పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య(ఐపిఎస్),అన్నారు. రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని మతసామరస్యానికి ప్రతీకగా నిలిచే ఇఫ్తార్ విందులో గురువారం సాయంత్రం సిపి సాయి చైతన్య ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు.నిజామాబాద్ లోని 5 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల తన గన్మెన్ అజార్ నివా సంలో కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన ఈ ఇఫ్తార్ విందులో ఆయన ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు.ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ,"ఈ దేశ సంస్కృతి మతసామరస్యంపై ఆధారపడినది,కులమతాల కు అతీతంగా మనం అందరం ఒక్కటే అనే భావన ప్రతి ఒక్కరిలో ఉండాలి అని అన్నారు.ఇలాంటి సందర్భాలు అన్నీ మానవీయ విలువలకు ప్రతీక గా నిలుస్తాయి"అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో నార్త్ రూరల్



సీఐ బి.శ్రీనివాస్,ఐదవ టౌన్ ఎస్ఐ ఎం.గంగాధర్,ముస్లిం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ వసూళ్లకు పాల్పడితే ఉపేక్షించేది లేదు

**గ్రామ అభివృద్ధి పేరుతో విడిసిలు, ప్రైవేటు సంస్థలు వసూళ్లకు పాల్పడితే కేసులు నమోదు.**
**జైనథ్ మండలం సాంగ్వి గ్రామంలో ఇసుక ట్రాక్టర్ వద్ద డబ్బులు వసూలు చేసిన వ్యక్తి, విడిసి పై కేసు నమోదు.**
**చట్ట వ్యతిరేకంగా డబ్బులు వసూలు చేసిన వారిపై పోలీసు కేసులు నమోదు చేయబడతాయని హెచ్చరించారు.**



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి , మార్చి 27,( విజన్ ఆంధ్ర) గ్రామ అభివృద్ధి పేరుతో చట్ట వ్యతిరేకంగా ఎవరివద్దనైనా గ్రామ అభివృద్ధి కమిటీలు, వ్యక్తులు కానీ డబ్బులు వసూలు చేసిన వారిపై ఎక్స్టార్షన్ కేసులు నమోదు చేయబడతాయని ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి తెలిపారు. చట్ట వ్యతిరేకంగా ప్రైవేటు సంస్థలు, వీడీసీలు ఎవరైనా డబ్బులు వసూలు చేసిన చట్ట ప్రకారం కేసులు నమోదు చేయబడతాయని హెచ్చరించారు. శనివారం జైనథ్ మండలం సాంగివీ గ్రామం శివారు పెన్గంగా నుండి ప్రభుత్వ పనుల నిమిత్తం ట్రాక్టరు లో ఇసుక తీసుకువెళ్తుండగా సాంగ్వి విలేజ్ డెవలప్మెంట్ కమిటీ పేరుతో చక్రి అను వ్యక్తి 300 రూపాయలు బలవంతంగా ట్రాక్టర్ డ్రైవర్ వద్ద నుండి తీసుకున్నట్లు, ట్రాక్టరు డ్రైవర్ షఫీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ఎవరైనా విలేజ్ డెవలప్మెంట్ కమిటీ పేరుతో ఇసుక ట్రాక్టర్లు, టిప్పర్ల వద్ద కానీ అక్రమ వసూళ్ళకు పాల్పడినట్లయితే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయబడతాయని హెచ్చరించారు. ఇతనిపై క్రైమ్ నెంబర్ .56/2025, %U/Sec. 308(2) r/w 3(5) BNS ( 384 r/w 34 IPC%) తో జైనథ్ పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు.




# నిరుపేద ముస్లింకుటుంబాలకు రంజాన్ కిట్ల పంపిణీ

**మారం నాగభూషణం జ్ఞాపకార్థంగా సేవా కార్యక్రమాలు- మారం శ్రీనివాస్**

మిర్యాలగూడ మార్చి 27 విజన్ ఆంధ్ర మిర్యాలగూడ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న జ్యోతిబాపూలే భవనంలో రంజాన్ మాసం సందర్భంగా మారం నాగభూషణం తండ్రి జ్ఞాపకార్థంగా వారి తరఫున సేవా కార్యక్రమాలు తల్లి మారం రంబాయమ్మ,మారం శ్రీనివాస్ విద్యుత్ శాఖ లో ఉద్యోగం చేసుకుంటూ కొద్దిపాటి సమయంలో నిత్యం నిరుపేదలకు సేవా కార్యక్రమాలు చేస్తూ ఉన్నారు. ముస్లిం నిరుపేదలైన ముస్లిం కుటుంబాలకు రంజాన్ సందర్భంగా రంజాన్ కిట్లు బీసీ భవన్లో పంపకాలు చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ కో కన్వీనర్ దాసరాజు జయరాజు, సీనియర్ జర్నలిస్టు హమీద్, వస్కుల మట్టయ్య, హఫీజ్ తదితరులు పాల్గొన్నారు.

# సియం సార్ .. సీతక్క మీ కాళ్ళు మొక్కుతాము అక్కా.... ఆదివాసులకు పట్టాలు ఇవ్వండి

**రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ ముందు ఆవేదన వెళ్ళగక్కిన కుమురం భీం కాలనీవాసులు**



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చి 27, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా మావల మండల పరిధిలోని కుమురం భీమ్ కాలనీ ని సందర్శించిన రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య..... ఈ సందర్భంగా సియం సార్ .....సీతక్క కాళ్ళు మొక్కుతా.... అదివాసులకు ఇళ్ళ పట్టాలు ఇవ్వండని రాష్ట్ర ఎస్సీఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ముందు కాలని వాసులు బావోద్వగానికి గురైనారు. గత పది సంవత్సరాలు గా ఇళ్ళ స్థలాలు కోసం పోరాటం చేస్తున్న కొమురంభీమ్ కాలనీ ని గురువారం నాడు రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య సందర్శించి వారి గోడు ను విన్నారు.. ఈ సందర్భంగా వెంకటయ్య మాట్లడుతూ... పక్కనే వున్న కోటీశ్వరులకు ఒక న్యాయం పేదలైన అదివాసులకు ఒక న్యాయమా అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి, జిల్లా మంత్రి సీతక్క ల దృష్టికి తీసుకవెళ్ళి సమస్య ను పరిష్కరిస్తామన్నారు. కోర్డు కేసును సాకుగా చూపి పట్టాలు ఇవ్వకపోవడం తగదన్నారు. చీకటి బతుకులకు వెలుగులు చూపిన మహానీయుడు బాబాసాహెబ్ అంబేద్కర్అని కొనియాడారు. అదివాసులకు అండగా వుంటానాన్నారు.మేము అడవి బిడ్డలం సార్ మేము భయానక పరిస్థితులలో జీవిస్తున్నామని ఆదివాసి తుడుం దెబ్బ రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షుడు గణేష్ అన్నారు. ఆరు బొర్లను మేమె వెసుకున్నాం...మాకు కరెంటు లేదు...చీకటిలో వున్నామని కరెంటు సౌకర్యం కల్పించాలని, మంచీనీరు సరఫరా చేయాలని కొరారు. పట్టాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమం లో కమిషన్ సభ్యులు నీలాదేవి, ప్రవీణ్, జిల్లా శంకర్,లక్ష్మినారాయణ డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్,అర్గిటి వినోద్ కుమార్, ఎస్సీ డిడి సునీత, గిరిజన సంక్షేమ శాఖ అధికారులు, మావల తహసిల్దార్ డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పులి కల్పన,చుంచు రాజేందర్, బ్యాగరి వేణు ,మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# భారతదేశంలో ఒకే దేశం ఒకే ఎన్నిక ప్రతి ఒక్కరూ సహకరించాలి

**అదిలాబాద్ జిల్లా బిజెపి అధ్యక్షులు పతంగే బ్రహ్మానంద్**



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,మార్చి 27, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో బిజెపి పార్టీ కార్యాలయంలో ఒకే దేశం ఒకే ఎన్నిక వర్క్ షాప్ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆదిలాబాద్ జిల్లా బిజెపి అధ్యక్షులు పతంగి బ్రహ్మానందం మాట్లాడుతూ.... దేశం మొత్తంగా ఎన్నికలను ఒకేసారి నిర్వహించడం దీని యొక్క ముఖ్య ఉద్దేశం ఈ విధానం వల్ల భారతదేశంలో ఎన్నో లాభాలు ఉన్నాయని ముఖ్యంగా దేశంలో ఎక్కడైనా వేరే రాష్ట్రంలో కూడా కొత్త అభివృద్ధి పనులను మరియు హామీలను అమలు చేయరాదు ఈ విధానం వలన కేంద్ర ప్రభుత్వానికి మరియు రాష్ట్ర ప్రభుత్వానికి ఎలాంటి లావాదేవాలు జరగరాదు దీనిని మోడల్ కూడా కండక్ట్ మోడల్ అని కూడా అంటారు మరియు ఎలక్షన్ అప్పుడు ఎన్నికల అధికారులు ఖర్చులను కూడా తగ్గించవచ్చు, ఒకే దేశం ఒకే ఎన్నిక వలన ప్రజాధనాన్ని కూడా అరికట్టించవచ్చు కానీ దీనికి ప్రతిపక్ష పార్టీలు వ్యతిరేకిస్తున్నారు. కావున దీనిని ప్రతి ఒక్కరు సహకరించాలని కోరుకుంటున్నాను అని అన్నారు.. ఈ కార్యక్రమంలో వారితోపాటు బిజెపి రాష్ట్ర జిల్లా ముఖ్య నాయకులు, మండల అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# ఫ్లిప్‌కార్ట్ 'ఏసి డీల్స్ సో గుడ్-ఇండియా రహేగా కూల్' ప్రచారం

హైదరాబాద్, మార్చి 27 (విజన్ ఆంధ్ర) : భారత దేశ స్వదేశీ ఇ-కామర్స్ ప్లాట్‌ఫామ్ అయిన ఫ్లిప్‌కార్ట్ తీవ్రమైన వేసవి వేడిని ఎదుర్కోవడానికి చమత్కారం, సాటిలేని ఆఫర్‌లను మిళితం చేసి 'ఏసి డీల్స్ సో గుడ్-ఇండియా రహేగా కూల్' అనే కొత్త ప్రచారాన్ని ప్రారంభించినట్లు ఫ్లిప్‌కార్ట్ హెడ్ మార్కెటింగ్, మీడియా ప్రతీక్ శెట్టి గురువారం నగరలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ భారతీయ గృహాలు ఎదుర్కొంటున్న వేసవి సవాళ్లను వెల్లడిస్తూ ఫ్లిప్‌కార్ట్ ఈ కొత్త ప్రచారాన్ని ప్రారంభించిందన్నారు. ప్రచార రూపకర్త, 22 ఫీట్ ట్రైబల్ వరల్డ్‌వైడ్‌కు చెందిన ఎన్‌సిడి విష్ణు శ్రీవాత్సవ్ మాట్లాడుతూ మండుటెండలు కలిగించే చికాకును సున్నితమైన హాస్యంతో ఆకట్టుకునే రీతిలో వెల్లడిస్తుందన్నారు. ఈ ప్రచారం మార్చి 26 నుంచి 31 వరకు జరిగే ఫ్లిప్‌కార్ట్ కూలింగ్ డేస్‌తో పాటుగా జరుగుతుందన్నారు.




# అనుమానాస్పద స్థితిలో మహిళా మృతి

టేక్మాల్ మార్చి,27 విజన్ ఆంధ్ర : అనుమానాస్పదస్థితిలో ఓ మహిళా మృతి చెందిన సంఘటన మెదక్ జిల్లా మండల కేంద్రమైన టేక్మాల్ లో గురువారం చోటుచేసుకుంది వివరాల్లోకెళ్తే ఈవిధంగా ఉన్నాయి. టేక్మాల్ గ్రామానికి చెందిన చింత పోచమ్మ (40) అనే మహిళ బుధవారం సాయంత్రం 5 గంటల ప్రాంతంలో కల్లు తాగటానికి వెళు న్నాను అని చెప్పి ఇంటి నుండి బయలుదేరిందని, రాత్రి వరకు ఇంటికి తిరిగి రాకపోవడంతో నేను నాతోటి వాళ్లతో క్రిసి వెతుకుతుండగా రాత్రి8 గంటల ప్రాంతంలో నా తల్లి పోచమ్మ ఊరు చివర నగల పోలంలో విగత జీవిగా పడి ఉందని మృతురాలి కూతురు చింత జ్యోతిక ఫిర్యాదులో పెర్కొంది. తన తల్లి మృతిపై అనుమనంగా ఉ ందని ఈ సంఘటనపై సమాగ్ర విచారణ చేసి చర్య తీసుకోవాలని ఆ పిర్యాదులో పెర్కొన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకోని దర్యాప్తు జరుపుతున్నట్లు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు.



# దామరగిద్దలో 6వ జిల్లాస్థాయి వాలీబాల్ టోర్నమెంట్

చేవెళ్ల,మార్చి 27 (విజన్ ఆంధ్ర): చేవెళ్ల మండలం దామరగిద్ద గ్రామంలో 6వ జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ ఈ నెల 29,30వ తేదీలలో నిర్వహించినున్నట్లు వాలీబాల్ నిర్వాహకులు తెలిపారు. వాలీబాల్ పోటీలకు ఎంట్రీ ఫీజు రూ.500 చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకుని ఆయా టీమ్ వివరాలను తెలియజేయాలన్నారు. రూరల్ విభాగంలో మొదటి బహుమతి రూ.30వేలు, ద్వితీయ బహుమతి రూ.20వేలు, తృతీయ బహుమతి రూ.10వేలు, అదేవిధంగా ఓపెన్ - టూ ఆల్ విభాగంలో మొదటి బహుమతి రూ.50వేలు, ద్వితీయ బహుమతి రూ.30వేలు, తృతీయ బహుమతి రూ. 20వేలు విజేతలకు ఇవ్వడం జరుగుతుందన్నారు. రూరల్ విభాగంలోని క్రీడాకారులు ఆధార్కార్డు అందజేయాలని. స్వంతగ్రామం నుండే ఆడాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ నియమనిబంధనలు పాటించి వాలీబాల్ టోర్నమెంట్లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. టోర్నమెంట్ వివరాల కోసం 768098877, 9032113340, 9550164093, 8074063420 సంప్రదించాలని తెలిపారు.